


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం | 23 ఏప్రిల్ 2025 | పేజీలు 12





# ఆర్..ఐ..వోనా.. కాసులతో కవరింగ్!

ప్రభుత్వ నిబంధనలు తూచ్.. విద్యార్థులకే ప్రమాదం అంటున్న మానసిక వైద్యుడు

## మరింత బరితెగింపులో కోచింగ్ సెంటర్ల క్యాష్

- నో కాలేజ్.. అటెండెన్స్ ఇంటర్నల్ మార్కులకు షూరిటీ
- అన్నీ చూసుకునేలా ఒక్కో విద్యార్థి అదనంగా రూ. 10వేలు ఆ ఉన్నత విద్యాధికారికి
- విద్యార్థినీ విద్యార్థుల తల్లితండ్రులతో కారుణ్య, ప్లాస్మా, ప్రతిభ ఓపెన్ మార్కెట్

పలు పోటీ పరీక్షలకు తర్ఫీదు తీసుకునే విద్యార్థిని విద్యార్థులారా మీకు డబుల్ ధమాకా. మేమంతా ఒక్కటైపోయాము. మీ లక్ష్యమే మా సంకల్పం. నెరవేర్చే గురుతర బాధ్యత అంతా ఇక మాదే. మీరు చేయాల్సిందల్లా మేము చెప్పినట్లు విని ఆర్..ఐ..వోను సైతం కాసులతో కవరింగ్ చేయడమే. ఆ కార్పొరేట్, ప్రైవేట్ విద్య సంస్థల యాజమాన్యాన్ని సైతం మేమే ఒప్పించుకుంటాము. నో కాలేజ్ మీరు కాలేజీకి వెళ్లాల్సిన పనిలేదు, అటెండెన్స్, ఇంటర్నల్ మార్కులకు మేము గ్యారెంటీ. కళాశాల బదులుగా మా..మా.. కోచింగ్ సెంటర్లలో రోజు 12 గంటలు లాంగ్ టర్మ్ పేరుతో కూర్చొని కోచింగ్ తీసుకుంటే సరిపోతుంది. మేము నిర్ణయించిన ఆ లకారపు ఫీజు తో పాటు అదనంగా మరో రూ, 10వేలు చెల్లించాల్సి ఉంది అంతే. ప్రభుత్వ నిబంధనలు తూచ్ అంటూనే కారుణ్య, ప్లాస్మా, ప్రతిభ కోచింగ్ సెంటర్‌లు విద్యార్థినీ విద్యార్థుల జీవితాలతో ఓపెన్ మార్కెట్ పెట్టేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. పలు ప్రముఖ విద్యాసంస్థల నిర్వాహకులు సైతం ఇందులో ప్రత్యక్షంగా కా.. పాత్రధారులే కావడం ఇక్కడి మరో విశేషం.

04



అనంతపురం, మేజర్ న్యూస్ ( నెట్వర్క్)



## అనధికార లేఅవుట్లపై వరస దాడులు..

**అహుడా చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ ఆదేశాలతో వేగం పెంచిన అధికారులు**

**రేకులకుంట, దయ్యాలకుంటపల్లి, చెన్నంపల్లి, నార్పల ప్రాంతాల్లో లేఅవుట్ల రాళ్ల తొలిగింపు..**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

అహుడా నిబంధనలు పాటించకుండా అక్రమంగా వేసిన లేఔట్లపై చర్యలు తీసుకోవాలని అహుడ చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్ పర్సన్ శివ నారాయణ శర్మ ఆదేశించిన నేపథ్యంలో అధికారులు వేగం పెంచారు. రెండు నెలల వ్యవధిలోనే నాలుగు సార్లు వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలు గుర్తించిన అనధికార లేఔట్ లపై ఉక్కు పాదం మోపుతున్నారు. మంగళవారం అహుడ పరిధిలోని రేకులకుంట సర్వేనెంబర్ 260, దయ్యాలకుంటపల్లి సర్వే నెంబర్ 117, చెన్నంపల్లి

మిగతా 3లో



## కూటమి ప్రభుత్వ హయాంలో నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

**గోరంట్ల మండలంలో 8 సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు చర్యలు**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ హయాంలోనే నాణ్యమైన విద్యుత్ రైతులకు ప్రజలకు చిన్న పరిశ్రమలకు అందించడం జరుగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలంలో గల గుమ్మయ్య గారి పల్లి సబ్ స్టేషన్ ఆవరణంలో అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోరంట్ల మండలంలో పూర్తిగాలో వోల్టేజ్ తో పాటు రైతులకు పుట్టిన పరిశ్రమలకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో భాగంగా 8 సబ్ స్టేషన్‌ల నిర్మాణాలకు ఇటీవల విద్యుత్ శాఖ మంత్రితో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అతి త్వరలోనే రెండు సబ్ స్టేషన్ ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో విద్యుత్ స్తంభాల తయారీ కేంద్రాన్ని అప్పటి మంత్రి రామచంద్రా రెడ్డి ఏర్పాటు చేయగా దానిని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని మళ్లీ కూటమి

మిగతా 2లో



## ప్రతి మొక్క బతకాలి

**జిల్లా ఫారెస్టు అధికారి విఘేష్ అప్పావ్**

**పామిడి, మేజర్ న్యూస్:** నర్సరీలలో విత్తే ప్రతి మొక్క బతకాలని జిల్లా ఫారెస్టు అధికారి విఘేష్ అప్పావ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆటవీశాఖ విశ్రాంతి భవనం లోని నర్సరీలను మంగళవారం జిల్లా పారెస్టు అధికారి విఘేష్ అప్పావ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఏయే రకమైన మొక్కలు ఉన్నాయని ఆరా తీశారు. ఏ మొక్కలు ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో మె ఎక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఉపయోగక రమైన మొక్కలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేం జర్ మధుబాబు, డిప్యూటీ రేంజర్ దీప, బీట్ ఆఫీసర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి బాబా జయంతికి ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి..

**జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా జరిగే కార్యక్రమాలను జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరఫున ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ టిఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులతో కలిసి శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది నవంబర్‌లో శ్రీ సత్యసాయి బాబా జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరగనుండగా వేడుకలలో పాల్గొనేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులతో జిల్లా అధికారులు తమకు అప్పగించిన పనులను ఆయా శాఖల ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమాలలో చేపట్టవలసిన పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయలో ప్రత్యేక హెలిప్యాడ్ ల ఏర్పాటుతో పాటు అదనంగా హైలిప్యాడ్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాల గుర్తింపు, భద్రతా చర్యలు,

మిగతా 2లో



## అంగన్వాడీ ఫైవ్ ప్లస్ చిల్డ్రన్స్ ను ఫస్ట్ క్లాస్కు ఎన్రోల్
### కూడేరు ఎంఈఓ 2 సాయి కృష్ణ

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని నారాయణపురం అంగన్వాడి సెంటర్‌లో మంగళవారం ఎన్రోల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 సాయికృష్ణ పాల్గొని మాట్లాడారు.. అంగన్వాడి సెంటర్లో ఉన్న 5 సంవత్సరాల పైబడిన విద్యార్థులను, మొదటి తరగతికి ఎన్రోల్ చేసినట్లు తెలిపారు. అంతకుముందు అంగన్వాడి సెంటర్ లో ఉన్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వారికి పట్టాలను అంద జేసి, విద్యార్థులను మొదటి తరగతికి ప్రమోట్ చేశారుఈ.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రమణ ప్రసాద్ ఉపాధ్యాయులు నారాయణ మానస దేవి జిలాన్ భాష మరియు మూడు అంగన్వాడీ సెంటర్ల టీచర్లు ఆయాలు పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వ హయాంలో
# నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం హయాంలో త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, సర్పంచ్ సరోజ నాగే నాయక్, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, మాజీ జడ్పీటిసి చందమూరి గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఋషభ దేవుడు, రాజారెడ్డి, నాగరాజు, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ, బొట్టు శ్రీనివాసులు, జనసేన సురేష్, సంతోష్ కుమార్, ట్రాన్స్కో ఎస్సీ సురేంద్ర, డిఈ రామిరెడ్డి, ఏఈ బాలకృష్ణ నాయక్, ఎంపీడీవో నరేంద్ర, ఆర్డబ్ల్యూ సీఏఈ మోహన్ తో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-17 జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు బుక్కరాయసముద్రం విద్యార్థి ఎంపిక



**శింగనమల, మేజర్ న్యూస్ :** 2025 ఏప్రిల్ 22 నుండి 27 వరకు ఢిల్లీలో జరిగే స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-17 బేస్బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున జాతీయ స్థాయి పోటీల లో పాల్గొనడానికి పి మోహన్ పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుక్కరాయసముద్రం క్రీడాకా రుడు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి వెళ్ళాడు. గత సంవత్సరం నవంబర్ 9 నుండి నవంబర్ 11 వరకు గుంటూరు జిల్లా యనమదలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల అండర్ - 17 బేస్బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకుగాను ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికై పాల్గొనడానికి వెళ్లడం జరిగింది. జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుల వసుంధర గోపాల్ రెడ్డి, పిడి లలితమ్మ, పిడి ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించారు.

## కందూరి కార్యక్రమానికి హాజరైన మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం రెండవ వార్డ్ కౌన్సిలర్ మెహరున్నిసా బేగం, ఆమె భర్త పీఏస్ మస్తాన్ ఆహ్వానం మేరకు మస్తాన్ వలి స్వామి దర్గా కందూరి కార్యక్రమంకు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. అనంతరం మస్తాన్ వలి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, సింగిల్ విండో ప్రెసిడెంట్ మల్లికార్జున, మాత్రు నాయక్, కౌన్సిలర్ ప్రభాకర్, నందీశ్వర్ చిప్పగిరి ప్రతాప్, అంజి ఫ్రూట్ మస్తాన్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి బాబా జయంతికి
# ముందస్తు ప్రణాళికలు చేపట్టాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు, రవాణా సేవలు, నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి సౌకర్యం, పట్టణ సుందరీకరణ పనులు, భక్త జనుల కోసం తాత్కాలిక బస్సు స్టేషన్ల ఏర్పాట్లు, తాత్కాలిక వసతి, మొబైల్ టాయిలెట్స్, చిత్రావతి నది సుందరీకరణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ ఉత్సవాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స శిబిరాల ఏర్పాటు, పంచాయితీ మరియు మున్సిపల్ శాఖ ద్వారా పారిశుద్ధ్య పనులు, పార్కింగ్, విద్యుత్తు మరియు త్రాగునీటి సరఫరా లాంటి తదితర లాంటి ముఖ్య విభాగాల ద్వారా సేవలందించాల్సి ఉంటుందన్నారు. మునిసిపాలిటీ పరిధిలో చేపట్టవలసిన పనులు కూడా ప్రణాళికాబద్ధంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. డిఆర్ఓ నేతృత్వంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొని ఎప్పటికప్పుడు ప్రస్తుత పనులపై పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అలాగే హెల్ప్ డెస్క్ ఏర్పాటుకు టూరిజం అధికారులు చర్యలు తీసుకోవాలని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో చిత్రావతి నదిలో గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, పంచాయతీరాజ్, ఆర్అండ్ బి,మున్సిపాలిటీ అధికారులు పుట్టపర్తి ఆర్డిఓ పర్యవేక్షణలో కార్యక్రమాలు పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి వచ్చి వెళ్లే వరకు చేయాల్సిన ఏర్పాట్ల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్, డిఎస్పి ఆధ్వర్యంలో బుక్కపట్నం, కర్ణాటక నాగేపల్లి, ఫైర్ ఆఫీసు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూముల్లో వాహనాల పార్కింగ్ స్థలాల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. వేడుకలలో పాల్గొనే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, చిన్న పొరపాట్లకు కూడా తావివ్వరాదన్నారు. విధుల్లో ఏవైనా సమస్యలు ఉంటే ఇప్పటినుండే జాగ్రత్తగా వాటిని పరిశీలించుకుని పరిష్కార మార్గాల చర్యలు చేపట్టాలన్నారు. జయంతి ఉత్సవాలకు హాజరయ్యే భక్తజనులకు మరియు సామాన్య ప్రజలకు అంతరాయాలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను మర్యాదపూర్వకంగా కలిసిన బిఎస్ కృష్ణారెడ్డి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మంగళవారంకు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గుంతకల్లులో భారీ జన సందోహం మధ్య ర్యాలీగా గుమ్మనూరు జయరాం 22 ఏప్రిల్ 2024వ తేదీన మధ్యాహ్నం నామినేషన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి, నామినేషన్ల టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, లీగల్ సెల్ ట్రెజరర్ అంజన్ రెడ్డి మరియు ఆలూరు న్యాయవాది యుగంధర్ వారి ద్వారా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన రోజే గుమ్మనూరు జయరాం అన్న మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచి6 చంద్రబాబుకు గిఫ్ట్ ఇస్తా పత్రికా ముఖంగా తెలియజేశారు. ఆ విధంగానే అఖండ విజయం సాధించి, గుంతకల్లు నియోజవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.

## పంచాయతీ కార్యదర్శి పనితీరుపై విచారణ చేపట్టిన ఈఓపీఆర్డీ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శి అశ్వర్థ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై ఈఓపీఆర్డీ మురళీ కృష్ణ మంగళవారం విచారణ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీన ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో గ్రామస్థులు ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. పంచాయితీ కార్యదర్శి అశ్వర్థ రెడ్డి విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, వేళకు సచివాలయానికి రావడం లేదని, నిధుల వాడకంలో సమాచారం అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, పారిశుధ్య కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని వచ్చిన ఆరోపణలపై క్షేత్రస్థాయిలో విచారించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కదరంపల్లి సోమశేఖర్, నాగిరెడ్డిపల్లి హనుమం తు, దేవేంద్రప్ప, శీన, వన్నూరుస్వామి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళకు రెండు నెలలకు సరిపడా సరుకులు అందజేత

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు



ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి చేతుల మీదుగా పాపంపల్లి గ్రామానికి చెందిన ఒంటరి మహిళ నందిని కుటుంబానికి రెండు నెలలకు సరిపడా సరుకులు అందించారు. పాపంపల్లి గ్రామంలో నందిని అనే మహిళ ఒంటరిగా జీవనం సాగిస్తుంది. కూలీ పనులకు వెళుతూ ఇద్దరు కూతుర్లను చదివించుకుంటూ జీవిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఆమెను పరిశీలించిన నిర్మలమురళి మంగళవారం రెండు నెలలకు సరిపడా 32 రకాల వస్తువులు అలాగే ఒక బియ్యం ప్యాకెట్ ను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు ప్రవాస భారతీయులు తమ అన్నయ్య వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేసామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగింపు "పోషణ పక్వాడ" కార్యక్రమం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ముగింపు పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పావతి ఆధ్వర్యంలో కమ్యూనిటీ సమావేశంను మస్తాన్ పేట 2 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు టీవీ మొబైల్ లో ఎక్కువ సమయం గడప రాదని పిల్లలతో ఎక్కువ సేపు సమయం పాటించాలని ఎండా కాలం కావున ఎండకు ఎక్కువగా పిల్లలను బయటికి పంపవద్దని అవగాహన కల్పించారు. తదుపరి వర్షాలు ఎక్కువగా వస్తున్నాయి కాబట్టి చిన్న చిన్న కుంటలు, కాలవలు ఎక్కువగా నీరు పారే ప్రదేశాలకు పిల్లలను పంపవద్దని తెలిపారు. పోషణ పక్వాడా ముగింపు కారణంగా తల్లులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉల్లిగమ్మ, మహిళా పోలీస్ తస్లిం, అంగన్వాడి కార్యకర్తలు నాగమణి, సుభాషిని, జూలియా, కుమారి, పిల్లల తల్లులు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు. అలాగే బెంచి కొట్టాల సుభాష్ చంద్రబోస్ స్కూల్లో అంగన్వాడి పిల్లలను 5 ప్లస్ చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవతి, అంగన్వాడి టీచర్లు, స్కూలు సిబ్బంది, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాటలు అభ్యంతరకరమైన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి. ఇటీవల మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉమ్మడి అనంతపురం జిల్లాలను సోలార్ హబ్ గా మారుస్తామని ప్రకటించినాడు. సోలార్ హబ్బుగా మంత్రి చెప్పిన మాటల్లో చూస్తే అది వాస్తవమని అనిపిస్తుంది అని అన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తున్నారు ఇది సంతోషకరమైన విషయం. ఈ విషయంపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతామని తెలుపుతూ ఈ హంద్రీనీవా కాల్వను వెడల్పు చేస్తే పరిష్కారం అవుతుంది, అలా చేయకపోతే అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్ర స్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటియుసి మండల ఉపాధ్యక్షులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల ద్వారా తల్లి బిడ్డ సంరక్షణ ప్రధాన లక్ష్యం

### అంగన్వాడి సూపర్వైజర్ విష్ణువర్ధిని

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లి బిడ్డ సంరక్షణకే ప్రధాన ప్రాధాన్యతను అందిస్తున్నారని అంగన్వాడీ సూపర్వైజర్ విష్ణువర్ధని తెలియజేశారు. మంగళవారం నగరంలోని రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషక విలువలతో కూడిన ఆహారం ద్వారా తల్లి బిడ్డకు ఆరోగ్య రక్షణ లభిస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వారికి నిశితంగా వివరించారు. పోషన్ పక్వాడ ఈ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న




ఆహారం అంగన్వాడీలో ఇచ్చు కిట్ల తో ఏమి దాని ఉపయోగాలు ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు ఏఎన్ఎం సూపర్వైజర్ విష్ణువర్ధని అంగన్వాడీ వర్కర్ లక్ష్మీనరసమ్మ, సత్యవతి తల్లులు గర్భవతులు బాలింతలు మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొనడం అయినది.



# ఘనంగా యువ నేత ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేకు కోసి సంబరాలు చేసుకున్న వైకాపా నాయకులు, కార్యకర్తలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత వై ప్రణయ్ రెడ్డి రాజకీయంగా మరింత ఎదిగి ఉన్నత పదవులను చేపట్టాలని ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ ఎర్రి స్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏసి ఎర్రి స్వామి, బసవరాజ్, కౌడికి గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న, అమిలినేని అనిల్ ఆకాంక్షించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో యువ నేత వై ప్రణయ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు , కార్యకర్తలు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువనేత వై ప్రణయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ప్రతి ఏడాది పార్టీ కార్యాలయంలో చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని గుర్తు చేశారు. యువ నేత ప్రణయ్ రెడ్డి ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని, రాజకీయంగా మరింత పురోగతి సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, ఆసిఫ్, మైనుద్దీన్, వార్డు సభ్యులు సర్మస్, కామర్తి ఎర్రి స్వామి, గురికాల ఓబులేసు, పెద్ద బీమా, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రి స్వామి, జోగి వెంకటేశులు, అంగదాల అంజి, మాజీ వార్డు సభ్యులు వెంకటేశులు, జోగి బీమా, మల్లప్ప, మూలగిరి పల్లె బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి

### : హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వరరావు



**పామిడి, మేజర్ న్యూస్:** విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని మోడల్ స్కూల్ మంగళవారం ఎద్దులపల్లి పీహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు బాల్య వివాహాలు, విద్య యొక్క ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల్య వివాహాల వల్ల యువతుల్లో ఎన్నో నష్టాలు సంభవిస్తాయన్నారు. అలాగే ప్రతి ఒక్క విద్యార్థిని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి బాగా చదువుకోవాలన్నారు. అలాగే ఇతరుల ప్రవర్తన పట్ల నిఘా ఉండాల న్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. అలాగే పర్సనల్ హైజిన్ గురించి వివరించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక మంలో ప్రిన్సిపల్ అరుణ, హెల్త్ సూపర్వైజర్ శ్రీరామ్ రెడ్డి ఏఎన్ఎంలు సుధా రాణి, ఉమాదేవి, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ఆశాలు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీకి గాయాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బోయ గోవిందు మంగళవారం ఉపాధి పనులు చేస్తుండగా ప్రమాదవశాస్తూ గుంతలో పడగా గోవిందుకి ఎడమ కాలు ఇరగిపోవడంతో అక్కడే ఉన్న ఉపాధి కూలీలు హుటాహుటిన బెలుగుప్ప ప్రభుత్వ వైద్య కేంద్రానికి తరలించగా అక్కడ వైద్యులు తాత్కాలిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎడమ కాలు విరిగిపోవడంతో వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఏపీవో మురళీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ల సలహా మెరుకుగోవిందు కు ఎన్ని రోజులు బెడ్ రెస్ట్ ఉంటే అన్ని రోజులు ఉపాధి పనులలో అర్ధభాగం నగుదును చెల్లించేందుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామన్నారు.

# అక్కల్‌కోట్ మహారాజ్ ఆరాధనోత్సవం పోస్టర్ ఆవిష్కరణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్ఎల్సీ కాలనీలోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ వలి స్వామి ఆశ్రమంలో శ్రీ సమర్థ సద్గురువు అక్కల్కోట్ మహారాజు ఆరాధన ఉత్సవం నిర్వహిస్తున్నట్లు విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కల్కోట్ మహారాజ్ 147వ ఆరాధన ఉత్సవాలు 26వ తేదీన శనివారం ఉదయం ఆలయంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి, అక్కల్కోట్ మహారాజుకు పండితులు సుంకేసుల సత్యనారాయణ శర్మచే పంచామృత అభిషేకాలు, హోమాలు విశ్రాంత ఉపాధ్యాయిని డా..పాణ్యం వసుంధర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాద వినియోగము సాయంత్రం నగరోత్సవం ఉంటుందన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

# లెదర్ ఫ్యాక్టరీని వెంటనే పునః ప్రారంభించండి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని రాచేపల్లి గ్రామంలో గతంలో ఎర్పాటు చేసి ప్రస్తుతం మూతపడిన లెదర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే పునః ప్రారంభించాలని భారతీయ భీమ్ సేన కమిటీ సభ్యులు సాకే ఓబులేష్, జై భీమ్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45 ఎకరాలలో 2002 వ సంవత్సరలో ప్రారంభించిన లెదర్ ఫ్యాక్టరీ 23 ఎండ్ల నుంచి నిరుపయోగంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి లెదర్ ఫ్యాక్టరీని ప్రారంభించి ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు.అనంతపురం జిల్లాలోని ఎకైక ఎస్సీ నియోజకవర్గం పై ఎ ప్రభుత్వం వచ్చిన చిన్నపుచూపు చూస్తోందని ఇది సరైన పద్ధతి కాదని విమర్శించారు.ఎస్సీ నియోజకవర్గంలోని ఎస్సీల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

# అనధికార లేఅవుట్లపై వరుస దాడులు

▸▸ మొదటి పేజీ తరువాయి

సర్వేనెంబర్ 435/1, నార్పల సర్వేనెంబర్ 11, 24, సర్వేనెంబర్ 5,6, సర్వే నెంబర్ 22, 23, సర్వే నెంబర్ 4 ల లో వేసిన అక్రమ లేఔట్లలో ఆయా పంచాయతీ కార్యదర్శులతో పాటు అహుడ సిబ్బంది లేఅవుట్ల రాళ్ళను తొలగించారు. తక్షణమే అనుమతులు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. లేనిపక్షంలో తదుపరి కఠిన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ... అనధికార లేఔట్ల విషయంలో ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. అహుడ నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని పక్షంలో చట్టపరంగా ముందుకెళ్లాలని అధికారులను ఆదేశించామన్నారు. కార్యక్రమంలో అహుడ ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జె పి ఓ హరీష్ చౌదరి, ప్లానింగ్ సిబ్బంది, ఆయా పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల కరపత్రాలు విడుదల



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మే 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తిరు పతిలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు విజయవంతం చేయా లని కోరుతూ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో కరపత్రాలు, గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీతో పాటు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకపోవ డంపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు వాగయ్య, తాలూకా అధ్యక్షులు కుమార్ నాయక్, నరేంద్ర, తేజ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పౌష్టికాహార పక్షోత్సవాలు

### - ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి నిర్వహించిన పౌష్టికాహార పక్షోత్సవాలు నేటి (22వ తేదీ)తో ముగిసినట్లు సూపర్వైజర్ ఈశ్వరమ్మ తెలిపారు. ముగింపు సందర్భంగా మండలంలోని వడ్రహొన్నూరు గ్రామంలో మంగళవారం 1వ అంగన్ వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలను సమావేశ పరిచి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించినట్లు తెలిపారు. అలాగే స్యామ్ మ్యామ్ పిల్ల గురించి ఎన్ఆర్సీ కి రెఫర్ చేయడంలో గల ప్రాముఖ్యతల గురించి వివరించారు. గర్భవతి నుండి రెండు సంవత్సరాల పిల్లల వరకు వెయ్యి రోజుల సంరక్షణ గురించి తెలిపారు. అనంతరం రెండు అంగన్ వాడీ కేంద్రాల నుండి ఐదు సంవత్సరాలు నిండిన 19 మంది పిల్లలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించి ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు గోవిందమ్మ , శివలింగమ్మ తో పాటు ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందం, మహిళా పోలీస్ అన్నపూర్ణ, అంగన్ వాడీ ఆయాలు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చాలంటూ రోడ్డుపై బైఠాయించిన కాలనీ వాసులు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సమస్య నెలకొంది. తాగునీటి సమస్యపై అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో మంగళవారం కాలనీ వాసులు జాతీయ రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ మా కాలనీలో తాగునీటి సమస్యతో పాటు పలు మౌలిక వసతులు సరిగా లేవని పలుమార్లు అధికారులకు ,రాజకీయ నాయకులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో రోడ్డుపై కి రావాల్సి వచ్చిందన్నారు. మాకు తాగునీరు అందించే వరకు రోడ్డుపై నుంచి లేవమని, పోలీసులు జోక్యం చేసుకొని అధికారులతో మాట్లాడి మీకు మంచినీటి సౌకర్యం కల్పిస్తాం అనడంతో సద్దుమణిగింది. అనంతరం కాలనీ వాసులకు ట్యాంకర్ల ద్వారా నీటి సౌకర్యం కల్పించారు.

## ఇతర ప్రాంతాల నుంచి ఎట్టి పరిస్థితుల్లో జిల్లాలోకి గంజాయి రాకూడదు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో ...నార్కోటిక్స్ పసి గట్టడంలో శిక్షణ పొందిన జాగిలంతో స్థానికంగా రైళ్లలో విస్తృత తనిఖీలు**

**రైలు బోగీలు, అనుమానాస్పదుల, వారి లగేజీలను క్షుణ్ణంగా చెకింగులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇతర ప్రాంతాల నుండీ ఎట్టి పరిస్థితుల్లో జిల్లా లోకి గంజాయి రాకూడదని... అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో అనంతపురం త్రీటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్ స్థానిక రైల్వేస్టేషన్లో ఈరోజు తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా అనంతపురంలో పోలీసులు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో సుశిక్షణ పొందిన షైనీ జాగిలం ద్వారా జిల్లా కేంద్రం గుండా వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఒడిస్సాలోని భువనేశ్వర్ నుండీ బెంగుళూరుకు అనంతపురం మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్ ప్రెస్ రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను షైనీ జాగిలం ద్వారా తనిఖీ చేశారు.

## ప్లాస్టిక్, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాం... భూమిని పరిరక్షించుకుందాం

### రైతులకు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ రవి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి.. మొక్కలు నాటడం ద్వారా భూమి సారవంతాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ అనంతపురం ఏడిఏ ఎంరవి రైతులకు పిలుపునిచ్చారు. ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా మంగళవారం ఏడిఏ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. భూమిని పునరుద్ధరించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం కోసం స్థిరమైన, పర్యావరణ అనుకూల ప్రయత్నాలను రైతులు చేపట్టాలని తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణని వాతావరణ మార్పు,అటవీ నిర్మూలన,కాలుష్యం మరియు జీవ వైవిధ్య నష్టం మన భూగ్రహాన్ని బెదిరిస్తున్నాయనీ, ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని భూమి దినోత్సవం అందరికీ గుర్తు చేస్తుందన్నారు. భూమాతను కాపాడుకోకపోతే లక్షల సంఖ్యలో వివిధ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. సంవత్సరం పట్టణీకరణ కారణంగా, కర్మకారాలు నెలకొల్పే నెపంతో పెద్ద పెద్ద మైదానల పరిమాణంలో అడవులు అదృశ్య అవుతున్నాయన్నారు. బాధ్యతగల ప్రతి పౌరుడు నీటిని ఆదా చేసి... హరిత సాంకేతికతకు మద్దతు ఇవ్వాలని సూచించారు. భూగ్రహాన్ని మనకోసం, భవిష్యత్తు తరాల కోసం రక్షించుకుందామని ప్రతిజ్ఞ రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శశికళ, రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టండి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని గరుడుచేడు గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ గరుడ చెడు పరిధిలోని నాగేపల్లి గ్రామం నందు బాల్య వివాహాలపై బాల్యంలో గర్భధారణ పై పిసిపి ఎన్ డిటి చట్టం గురించి అవగాహన కార్యక్రమం డాక్టర్లు కే గీతా భార్గవి సి శ్రావణి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాల వివాహం వల్ల అనర్థాలు మాతృ శిశు మరణాల సంభవిస్తాయని దేశ పురోగతికి ఈ వివాహాలు అనర్థదాయకమని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ఎన్ శ్రీనివాస్, వి వెంకట లక్ష్మమ్మ, ఏఎన్ఎం ఎస్ లక్ష్మీదేవి, ఆశా కార్యకర్త మాణిక్యమ్మ, అంగన్వాడి కార్యకర్త జె గీతాలక్ష్మి మరియు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్..ఐ..వోనా.. కాసులతో కవరింగ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**ఏంది ఈ కాసులతో కవరింగ్.. అన్నది మీ అందరికీ తెలియాలంటే చిత్తగించండి ఈ కథనం అమాంతం**

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి కేవలం 100 మీటర్ల దూరంలో కారుణ్య ఇన్స్టిట్యూట్ లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఎదురుగా ఓ రెసిడెన్షియల్ భవనాన్ని అద్దెకు తీసుకొని కమర్షియల్గా కోచింగ్ నిర్వహిస్తున్నది. అదేవిధంగా మరో కోచింగ్ సెంటర్ ప్లాస్మా అనంత నగరంలోని మూడో రోడ్డులో నిర్వహిస్తోంది. అదే మూడో రోడ్డులోనే శ్రీ ప్రతిభ ట్యుటోరియల్ నే ఇన్స్టిట్యూట్గా మార్చేసి కోచింగ్ వ్యాపారం పెట్టేసారు. ఈ కోచింగ్ సెంటర్లు అన్నీ కూడా ప్రభుత్వ నియమ నిబంధనలను పాతేసి విద్యార్థుల లక్ష్యం, భవిష్యత్తును బూచిగా చూపి ఎంసెట్, నీట్, ఐఐటి, ఎన్ఐటి అన్ని పోటీ పరీక్షలు, పబ్లిక్ పరీక్షలకు సైతం దీర్ఘకాలిక తర్ఫీదు ఇస్తామని రూ.వేలు కాదు లక్షల్లోనే గుంజడం మొదలు పెట్టారు. ఈ అక్రమంగా వసూలు చేసిన డబ్బులో కళాశాల ఉన్నత అధికారైన ఆర్ఐఓ కు, కోచింగ్ తీసుకునే విద్యార్థి, విద్యార్థులు ఏ కళాశాలకు సంబంధించిన వారైనా ఆ కళాశాల యాజమాన్యాన్ని ఒప్పించి కళాశాలకు వెళ్లకుండా అటెండెన్స్, కళాశాల ఐడీ కార్డు, హాల్ టికెట్ తదితర అన్నీ చివరకు ఇన్నర్ మార్కులు కూడా వేసేలా కాసుల కవర్ తో కవరింగ్ చేస్తున్నారని తెలిసింది. లాంగ్టర్మ్తో పాటు షార్ట్ టర్మ్ కూడా కళాశాలకు పోకుండా మరో రకమైన ఫీజు ఫిక్స్ చేసి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారట. తాము ఈ కథనంలో తెలిపిన ఆ కారుణ్య, ప్లాస్మా, ప్రతిభ కోచింగ్ సెంటర్లలోనే దాదాపు వందల మంది విద్యార్థులు పలు పోటీ పరీక్షలకు తర్ఫీదు తీసుకుంటున్నారట అది కూడా కళాశాలకు వెళ్లకుండా వెళ్ళినట్లు అటెండెన్స్ వేసుకొని. “మేజర్ న్యూస్” కు అందిన అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఈ కళాశాలలలోని( నారాయణ, చైతన్య, నలంద, సివిఆర్, పి ఆర్ కె, వికాస్ తదితర జూనియర్ కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థిని, విద్యార్థులు ఆయా సంబంధిత కళాశాలలకు వెళ్లకుండానే కళాశాలకు వెళ్ళినట్టుగా అటెండెన్స్, హాల్ టికెట్, ఐడి కార్డ్ , అత్యధికంగా ఇన్నర్ మార్కులు కూడా పొందుతున్నారట. ఇదే విషయంపై సంబంధిత ప్రాంతీయ తనిఖీ కార్యాలయపు అధికారికీ **“మేజర్ న్యూస్”** వివరణ కోరగా.. అలాంటిదేమీ ఉండదు, నా దృష్టికి రాలేదు ఆ ఆర్ఐఓ మాటలు ఎలా ఉన్నాయంటే “మేజర్ న్యూస్” పక్కా ఆధారాలతో సమాచారం అందించినా అలాంటిదేమీ ఉండదు నా దృష్టికి రాలేదు అంటూ చిలకమ్మా కాకమ్మ కలిసి గోరింకా పూసింది అనే పాట పాడినట్లు గా ఆయన మాట్లాడిన మాటల తీరు చూస్తే ఇదంతా కాసులతో కవరింగా అన్న ఆశ్చర్యం ఎవరికైనా కలగక మానదు. ఒక్కసారి ఆ కళాశాలలకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్, “మేజర్ న్యూస్” సేకరించిన ఆ కోచింగ్ సెంటర్లకు సంబంధించి అటెండెన్స్ రిజిస్టర్, ఆ యా కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినీ విద్యార్థుల చిత్రాలను, అక్కడి సీసీ కెమెరాలు పరిశీలిస్తే ఇట్టే ఆ ఇంటి దొంగలు దొరికిపోయే అవకాశం ఉందని “మేజర్ న్యూస్” తెలియజేస్తుంది. ఈ కోచింగ్ సెంటర్ల క్యాష్ క్యాచింగ్ కు సంబంధించిన మరో ఆసక్తికర కథనాన్ని సవివరంగా ఎవరెవరు ఇందులో పాత్రధారులు సూత్రధారులు అన్నది **“మేజర్ న్యూస్”** ప్రచురిస్తుందని తెలియజేస్తున్నాము.




### విద్యార్థిని, విద్యార్థుల ప్రాణానికే ప్రమాదం

**ఎండ్లూరి ప్రభాకర్, మానసిక వైద్య నిపుణులు**

నిరంతరంగా రోజుకు 12 గంటలు పోటీ పరీక్షల శిక్షణ అంటూ కోచింగ్ సెంటర్లు విద్యార్థిని విద్యార్థులకు ఒకే చోట కూర్చోబెట్టి తర్ఫీదు ఇవ్వడం వారిని మానసికంగా మనోవేదనకు గురి చేయడమే కాకుండా సరైన గదుల్లో శిక్షణ లేని కారణంగా గాలి, వెలుతురు సక్రమంగా అందక ఆరోగ్యం క్షీణించి ప్రాణాలకు కూడా ప్రమాదంగా మారే అవకాశం ఉందని మానసిక వైద్యుడు ఎండ్లూరి ప్రభాకర్ తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జిడిఎస్ ఉద్యోగుల దీర్ఘకాల పెండింగ్ డిమాండ్ల సాధన కోసం నల్ల బ్యాడ్జీలతో నిరసన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కేంద్ర సంఘం పిలుపుమేరకు ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మంగళవారం ఉప తపాలా కార్యాలయం నందు యూనియన్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మా డిమాండ్లను వెంటనే అమలు చేయాలి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పెన్షన్ స్కీమ్ ఎస్ డి బి ఎస్ కు బదులుగా ఎన్ పి ఎస్ లేదా యుపిఎస్ నెలవారీ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి జిడిఎస్ ఉద్యోగులను ఎనిమిది గంటలు పని ఉద్యోగులుగా పరిగణించాలి వీడియోస్ ఉద్యోగుల జీతభత్యాలను ఎనిమిదో వేతన కమిటీ పరిధిలో లెక్కించాలి డిపార్ట్మెంట్ ఉద్యోగులతో సమానంగా టైం బౌండ్ ఫైనాన్స్ పాప్ గ్రేడియేషన్ అమలు చేయాలి, జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను ఆపివేయాలి లాప్ టాప్ ప్రింటర్ మరియు బ్రాడ్ బ్యాండు వైర్లెస్ నెట్వర్క్ సౌకర్యాలు బి ఓ లకు కల్పించాలి, బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులను అధునికరించాలి వెంటనే ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉమ్లా నాయక్, జయ రాములు, శివానంద, రామకృష్ణ, గాయత్రి, మోహన్, కృష్ణ ,మస్కిన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు “వాహనముల బహిరంగ వేలం”

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన 03 ద్విచక్ర వాహనాలను 23వ తేదీ (బుధవారం) ఉదయం 11.00 గంటల సమయములో ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, అనంతపురం వారి ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణము నందు బహిరంగ వేలము వేయబడునని, కావున ఆసక్తి కలవారు ద్విచక్ర వాహనాలకు రూ.1000లు పాడుటకు ఎంట్రీ రుసుమును చెల్లించి మరియు ఆధార్ కార్డు తో వేలము నందు పాల్గొనవచ్చు అని ఎస్సై శివ తెలిపారు.



## ఎరువుల వినియోగం గూర్చి రైతులకు అవగాహన సదస్సు



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆర్ కొట్టాల గ్రామంలో మంగళవారం వ్యవసాయ సహాయసంచాలకులు పద్మజ మండల వ్యవసాయాధికారి పెన్నయ్య ల ఆధ్వర్యంలో ముందుగా మట్టి నమూనా సేకరించి మట్టి పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వినయోగం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సూక్ష్మ పోషకాల ఉపోయోగం, సేంద్రియ కార్బణం యొక్క ప్రాధాన్యత గూర్చి రైతులకు తెలియజేశారు. అనంతరం మండల కేంద్రములో వ్యవసాయ కేంద్రం నందు ఆర్ఎస్ కె సిబ్బంది కి ఫార్మర్ విశిష్ట సంఖ్య త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఇన్ పుట్ సబ్సిడీ సెనగ పంటకు పంట నష్ట వివరాలును ఈ క్రాప్ ఆధారంగా రైతులు జాబితా రెండు రోజుల లోపు పూర్తి చేయాలని తెలిపారు. మట్టి నమూనాల సేకరణ మొదలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాఘవేంద్ర రైతులు రాజగోపాల్, శీనా, జయసింహా, మురళి, ఎర్రిస్వామి, విఎఎ కుళ్లాయి నాయక్, ఏఈఓ కైలాష్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

### -ఎంఈఓ జయానాయక్

**పామిడి, మేజర్ న్యూస్:** కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం, మోడల్ స్కూల్లో నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ జయానాయక్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేజీబీవీలో హెడ్ కుక్-1, స్కావెంజర్-1, మోడల్ స్కూల్లో చౌకీదార్-1, హెడ్ కుక్-1, అసిస్టెంట్ కుక్-2 పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 30లోపు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో దరఖాసులు అందజేయాలన్నారు. ఈ పోస్టులకు స్థానిక మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జిల్లా జడ్జిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా జడ్జి భీమారావు ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టులోని తన ఛేంబర్లో ఉన్న నూతన జడ్జికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధిత ప్రజలకు న్యాయం... నిందితులకు శిక్షలు పడేలా ఇరు శాఖల అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పని చేద్దామని... ఇరు శాఖల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొనేలా సమన్వయంతో ముందుకెళ్దామని జిల్లా జడ్జి, ఎస్పీలు ఆకాంక్షించారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో



నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని గౌకన పల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో అంజనప్ప పరిశీలించారు. అందులో భాగంగా వెలిచల ముల గ్రామ పంచాయతీ గోపాలపురం, గౌకనపల్లి గ్రామ పంచాయతీ, టి ఎన్ పల్లి గ్రామ పంచాయతీ నందు మంగళవారం ఉపాధి పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఎంపీడీవో కూలీలకు తగు సూచనలు జారీ చేయడం జరిగింది. మర్రి కొమ్మదిన్నె గ్రామ పంచాయతీ నందు పశువుల త్రాగునీటి తొట్టె నిర్మాణ పనులను కూడా పరిశీలించడం జరిగింది. అంతే కాకుండా గౌకనపల్లె గ్రామం నందు మూఢ నమ్మకాలపై అవగా హన సదస్సు కార్యక్రమంలో ఎన్ పీ కుంట పోలీసు సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మర్రి కొమ్మదిన్నె గ్రామ సచివాలయం తనిఖీ చేయడం జరిగింది. ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వడసలమ్మ మారెమ్మ ఉత్సవాలు..



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని హారే సముద్రం గ్రామంలో మంగళవారం వడసలమ్మ మారెమ్మ ఉత్సవాలను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం. అమ్మ వార్లకు భక్తిశ్రద్ధలతో గ్రామ మహిళలు జ్యోతులను పెద్ద ఎత్తున మోస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తాదులు పాల్గొన్నారు.

## లోటస్ పాఠశాలలో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్‌ల ప్రదానం



హిందూపురం మేజర్ న్యూస్ :- స్థానిక మున్సిపల్ పరిధిలోని కొట్నూరు వద్ద గల లోటస్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో మంగళ వారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డి జీవిత, ఆర్ తన్విత రెడ్డి లు గ్రీన్ బెల్ట్, మేఘన, జాహ్నవి , తనుష లు ఆరెంజ్ బెల్ట్, పావని ఎల్లో బెల్ట్ లను సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థినీ లకు కరాటే, మార్షల్ ఆర్ట్స్ విద్యలలో ప్రావీణ్యత సంపాదించాలని తద్వారా వారు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు. కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను మాస్టర్ జనార్ధన్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి...



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం గంగనపల్లి గ్రామంలోని సచివాలయం,విలేజ్ హెల్త్ క్లినిక్ ని బిజేపి పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి సదర్శించారు. సచివాలయ సిబ్బంది పనితీరుని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సచివాలయం పక్కనే ఉన్న మట్టి కుండలు చేస్తున్న కమ్మరి నారాయణ స్వామిని అడిగి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన పథకం గురించి వారికి తెలియజేసి చేతి వృత్తుల వారికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు దామోదర్, అయ్యప్ప, వెంకటస్వామి,బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కొల్లాపురమ్మ ఊరుదేవర

రాయదుర్గం, మేజర్ న్యూస్: మండలంలోని కొంతానపల్లి గ్రామంలో కొల్లాపురమ్మ ఊరుదేవర సందర్భంగా మంగళవారం ఆంజనేయ స్వామి దేవాలయం నుండి కొల్లాపురమ్మ ఆలయం వరకు భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన, ఆకుపూజ, పుష్పాలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి ఉరాలు, డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారి దున్నపోతును గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. తెల్లవారు ఝూమున జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరుదేవర సందర్భంగా గ్రామంలో జాతర నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు, భక్తులు తెలిపారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించిన సిహెచ్‌వోలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఏపీఎంసీఏ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా పరిధిలో ఏపీఎంసీఏ జిల్లా శాఖ ద్వారా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కలెక్టరేట్ ఎదురుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మాట్లాడుతూ గౌరవంతో కూడిన వేతనంతో పాటు బాధ్యతతో కూడిన పనిని చేపట్టడానికి తాము సిద్ధమని అలాగే గవర్నమెంట్ కూడా తమ ఆర్థిక పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేసి దరిద్రరేఖ దిగువ కి మా బతుకులు వెళ్లకుండా మాకు ఫిక్స్ పే మరియు తొలగించిన ఈపీఎఫ్ ని పున: ప్రారంభించాలని కోరారు దీనితో పాటు , 23% హైక్ ను గతంలో తాము కోల్పోయి ఉన్నాము అని , తమ సొంత జోబులో నుంచి పెట్టుకుం టున్న క్లినిక్ అద్దెలు మరియు విద్యుత్ బకాయిలను సమయానికి విడుదల చేయాలని, ట్రాన్స్ఫర్ పాలసీని తమకు వర్తింపజేయాలని అలాగే ఆరు సంవత్సరాలు కంప్లీట్ చేసుకున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్సిడిసిడి కార్యక్రమంలో భాగంగా వీరు క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్న అందుకు సంబంధించిన యాప్స్ లో వేరే క్యాడర్ వాళ్లు చేసినట్లు రిఫ్లెక్ట్ అవుతున్నది. దానితోపాటు పీహెచ్సీ పరిధిలో వీరిని ఒక బఫర్ స్టాఫ్ గా వాడుకుంటున్నారు అని , పిహెచ్సి పరిధిలో ఉన్న ఏ ఉద్యోగి అయినా రాని యెడల వారి ప్లేస్ లో వారి యొక్క డ్యూటీలోనే తమతోటి చేయిస్తున్నారు. అని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో పనిచేస్తున్న కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్లను పీహెచ్సీ డ్యూటీలకు వాడకూడదని సి ఎఫ్ డబ్ల్యూ నుంచి ఖచ్చితమైన గైడ్లైన్స్ ఉన్న కొన్ని పీహెచ్సీలలో స్టాఫ్ నర్స్ లో స్థానంలో సిహెచ్ఓ లను వాడుకుంటున్నారు ఈ విషయాన్ని వారు కలెక్టర్ కి మెమోరెండం సమర్పించు కునే సమయం లో విన్నవించుకుంటే ఆయన స్పందిస్తూ జిల్లా పరిధిలో ఎన్ని పీహెచ్ లలో ఈ విధంగా వాడుతున్నారు తగిన ఆధారాలను సమర్పించవలసిందిగా సి హెచ్ ఓ లకు సూచించారు.

# జేఎన్టీయూ బిసి ఆచార్య సుదర్శన్‌రావుకు ఘన సన్మానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ఎన్టీఆర్ ఆడిటోరియంలో మంగళవారం కళాశాల భోధన సిబ్బంది అద్వర్యంలో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి మాట్లాడుతూ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు సౌమ్యుడు, మృద స్వభావి, ముక్కు సూటి మనిషి, నిగర్వి అని నిబద్ధత కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆచార్య హెచ్. సుదర్శన రావు యూనివర్సిటీలో రెక్టారు గా, డైరెక్టర్ గా అనేక పదవులు చేపట్టి విశ్వవిద్యాలయాన్ని ఉన్నతమైన స్టితికి తీసుకెళ్ళడంలో ముఖ్య మైన పాత్ర పోషించారని తెలిపారు. కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ ఆచార్యులు, అనేక పేటెంట్స్ ను, అవార్డ్స్ ను సాధించారని తెలిపారు. అయన దగ్గర మూర్తిభవించిన సౌమ్యతను, నిబద్ధతను అందరు నేర్చుకోవాలని, విశ్వవిద్యాలయానికి అనుభవ జ్ఞులైన ఇలాంటి ఉపకులపతి మన యూనివర్సిటీ కి రావడం మన అదృష్టం అని తెలిపారు. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య అధ్యక్షతన యూనివర్సిటీని, కళాశాలను ఉన్నత పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు. అనంతరం జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తనపై నమ్మకం ఉంచి ఈ ఉపకులపతి భాద్యతను అప్పగించిందని, ఈ భాద్యతను సక్రమంగా నిర్వహిస్తానని, అందరికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, యూనివర్సిటీ అబివృద్ధికి అందరి తోడ్పాటుతో కలిసి పని చేసి యూనివర్సిటీ ని ఉన్నత స్థాయి కి తీసుకెల్లుతానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆచార్య టి. నారాయణ రెడ్డి అధ్యక్ష్యత వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఆచార్య హెచ్. సుదర్శన రావు ఉన్నతమైన విద్యను అభ్యసించి 42 సంవత్సరాల తన భోధన, పరిశోధన అనుభవంతో మంచి సంస్కరణలు తీసుకొచ్చారని, మునుముందు యూనివర్సిటీని విజయపథంలో నడిపించగలరని ఆకాంక్షించారు. అనంతరం ఆచార్య హెచ్. సుదర్శన రావు ని కళాశాల భోధన సిబ్బంది ఘనంగా సన్మానించిం ది. ఈ సందర్భంగా జేఎన్టీయూఏ కళాశాల అధ్యాపకులు ఆచార్య హెచ్. సుదర్శన రావు విశిష్ట సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర, టీచింగ్ స్టాఫ్ ప్రెసిడెంట్ ఆచార్య టి. నారాయణ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ శారద, విభాగాధిపతులు, భోధన, భోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి, వడదెబ్బపై అవగాహన..



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం బీడుపల్లి గ్రామంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, క్షయ వ్యాధి వడదెబ్బ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము చేయరాదని, ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండా లని ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉన్న, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైధ్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చేదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై పరీక్షలు చేస్తారని, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన ఉండాలని తెలిపారు .వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని,కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరి తీసుకెళ్లాలని, తరచూ నీరు, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్ల మీద అమ్మే చల్లని,రంగు పానీయాలు,కలుషిత ఆహారం తీసుకోరాదని, తాజా కూరగాయలని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలని,నీరు, పళ్ల రసాలు,కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, భోజనం మితంగా తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని, పౌష్టి కాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ పరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు రాధ, అనురాధ ,టీ బి హ్చ్ వి రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు గులాబ్ జాన్, లక్ష్మీదేవి ,పాల్గొనడం జరిగింది.

# కార్మిక చట్టాలు, లేబర్ కార్డు ఉపయోగాలు తెలుసుకోవాలి

**- ఉమ్మడి జిల్లా లేబర్ అసిస్టెంట్ కమిషనర్ సూర్యనారాయణ**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కార్మిక చట్టాలు, లేబర్ కార్డు ఉపయోగాలు ప్రతి కార్మికుడు తెలుసుకోవలసిన అవసరం ఉందని ఉమ్మడి జిల్లా లేబర్ అసిస్టెంట్ కమిషనర్ సూర్యనారాయణ, ధర్మవరం లేబర్ ఆఫీస్ ఇంచార్జ్ నరేష్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్ నందు గల ఎన్జీవో హోమ్ లో కార్మిక చట్టాల అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల గురించి, కార్మికులకు లేబర్ కార్డు చేయించుకోవడం వల్ల వాటి వల్ల ఉపయోగాలు, సంక్షేమ పథకాలు గురించి కార్మికులకు తెలియజేయడం జరిగింది అని తెలిపారు. కార్మిక చట్టాలు కార్మికుల శ్రేయస్సు కొరకు రూపొందించబడిందని తెలిపారు. కార్మికుల చట్టాలు కార్మికుల శ్రేయస్సుకు ఉపయోగపడతాయని తెలిపారు. కాబట్టి కార్మికులందరూ కూడా ఇటువంటి సభలో తెలుసుకున్న విషయాలను అందరికీ తెలిపినప్పుడే అది సత్ఫలితాలను ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్ ఎలక్ట్రిషన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, గోవిందరాజులు, అన్నం లక్ష్మీనారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, నాగేంద్ర, తాజుద్దీన్, సుబ్బయ్య, మసూద్, చిన్న, రామకృష్ణ, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యం

**- తొగటవీర క్షత్రియులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి మంగళవారం గర్భిణిలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. డాక్టర్ ఓంకార్, ఇందులో భాగంగా వివిధ పరీక్షలకు మండల వ్యాప్తం నుండి గర్భిణీలు వచ్చి పలు వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు తొగటవీర క్షత్రీయులు. మంగళవారం తొగటవీర క్షత్రీయ సంఘం సభ్యులు అనురాధా వెంకటేష్ దంపతులు గర్భిణీలకు అన్నదానం చేసారు. ప్రభుత్వ వైద్యులు ఓంకార్, సిహెచ్ ఓ రవీంద్ర సమక్షంలో తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షులు సిసి హరిదాస్ ఆధ్వర్యంలో ఈ అన్నదానం చేసారు. ఈ సందర్భంగా అనురాధా వెంకటేష్ మాట్లాడుతు గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందిచి, వారిని బలంగా తయారు చేసి, వారి ఆరోగ్యం కాపాడడమే తమ లక్ష్యమని, పౌష్టిక ఆహారం అందక ఇబ్బందులు పడుతున్న గర్భిణిలకు మంచి ఆహారం, పోషక విలువలు ఉన్న పదార్థాలు అందిచడమే తొగటవీర క్షత్రీయుల సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసులు, లింగాలపల్లి సూర్యనారాయణ, దేవాంగం ఆంజనేయులు రంగన ఉపేంద్ర దేవాంగం బండ శివప్రసాద్, గట్టు మహేంద్ర పూజారి మనోహర్ పూజారి జగదీష్ రంగన గోపాల్ అమర్నాథ్, ఎర్రజోడు జయరాములు, ఆకుల అనిల్, రంగన దామోదర్, పామిశెట్టి ఈశ్వర్, చింతా పురంధర్, పల్లా నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ అడ్జెస్ట్మెంట్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వర్క్ అడ్జస్ట్మెంట్ టీచర్లుగా ఐదు మంది ఉపాధ్యాయులను ఎంఈఓ ద్వారా నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆ ఐదు మంది ఉపాధ్యాయులు తమదైన శైలిలో పదవ తరగతి విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తూ, మంచి నడవడికలు కూడా నేర్పడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో వీరు చేసినటువంటి సేవను, ప్రతిభను దృష్టిలో ఉంచుకొని ఐదు మంది ఉపాధ్యాయులైన గోవిందు, నాగేంద్ర కుమార్, కవిత, సుజాతమ్మ, అశ్విని లను హెడ్మాస్టర్ ఉమాపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ ఉమాపతి మాట్లాడుతూ పదవ తరగతి విషయంలో మిగిలిన తరగతుల విషయంలో ఈ ఐదు మంది ఉపాధ్యాయులు చేసిన సేవలు ఎంతో మేలు చేయడం జరిగిందని తెలిపారు. వీరిని సన్మానించడం మా యొక్క బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం వర్క్ అడ్జస్ట్మెంట్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాకెంతటి గౌరవాన్ని ఇచ్చి సన్మానించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య

**- ప్రిన్సిపాల్ ప్రశాంతి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల ప్రవేశాల కోసం ఇంటింటా కరపత్రాలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ పట్టణంలోని పోతుకుంట రోడ్డు దుర్గా నగర్ సుందరయ్య నగర్ రేగాటిపల్లి రోడ్డు నందుగల విద్యార్థుల ఇండ్లకు, తల్లిదండ్రుల పనిచేసే చోటుకు వెళ్లి ప్రభుత్వ కళాశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ కళాశాలలో లభించే ఉపయోగాలు, వసతి, తదితర వివరాలను కూడా తెలియజేయడం జరిగిందన్నారు. నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఈ సంవత్సరం ప్రభుత్వం కొత్త సంస్కరణను ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా ఎంపీసీ విద్యార్థులు బయాలజీ ఆర్ట్స్ సబ్జెక్ట్స్ అలాగే బైపిసి విద్యార్థులు మాథ్స్ ఆర్ట్స్ సబ్జెక్టులు అలాగే ఆర్ట్స్ విద్యార్థులు మాథ్స్ బయాలజీ సబ్జెక్టు ఎన్నిక వంటి సంస్కరణలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇటువంటి అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజేసి ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు లేని
# శాస్త్రీయ సమాజమే జే వీ వీ లక్ష్యం..

**- జేవీవీనాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజమే జేవీవీ లక్ష్యమని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ఆదిశేషు అన్నారు. పట్టణంలోని గణేశ్ మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం యురేకా సైన్స్ ఎక్స్ ఫో విజేతల అభినందసభను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జేవీవీ నిర్వహించిన ప్రయోగాల ఆన్లైన్ వీడియో కంటెస్ట్ యురేకా సైన్స్ ఎక్స్పోలో గణేశ్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినిలు మేఘన. తేజస్వినిలు జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారని పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. వీరిని హెచ్ఎం, జేవీవీ నాయకులు అబినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం జేసినీ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ.... జన విజ్ఞాన వేదిక మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్నామన్నారు. జెవీవీ నైతిక విలువలతో కూడిన విద్య కోసం, ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం, స్వవలంబన కోసం కృషి చేస్తున్న సమస్త సైన్స్ అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందాలంటే పాఠశాలలు, కళాశాలలో అత్యాధునిక ప్రయోగాలు 5 అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేవివి పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు, ఏపీటీఎఫ్ నాయకులు సానే రవీందర్ రెడ్డి, పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు శేఖర్, గోపి పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ పై దాడి కేసులో నలుగురికి రిమాండ్



**దర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కదిరిగేటు సమీపంలో ఆదివారం రాత్రి కానిస్టేబుల్ విశ్వనాథ్ పై దాడి చేసిన కేసులో నలుగురిని రిమాండ్ కు తరలించినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. కదిరిగేటు సమీపంలో రహదారి ప్రక్కన ఎగ్ సెంటర్ నిర్వహిస్తున్న ఆనంద్ .దుకాణం మూసివేయాలని కానిస్టేబుల్ విశ్వనాథ్ చెప్పారు. ఆ సమయంలో అక్కడికివచ్చిన రాజు అనే వ్యక్తి కానిస్టేబుల్ గొడవ పెట్టుకున్నారు. రాజు మద్దతుగా హరిప్రసాద్, ఆనంద్, అరుణ కుమార్, శివప్రసాద్లు వచ్చి కానిస్టేబుల్ విశ్వనాథ్ తీసుకువచ్చిన కారు అద్దాలను ధ్వంసం చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కానిస్టేబుల్ పిర్యాదు మేరకు నలుగురిపై కేసు. నమోదు చేసి మంగళవారం రిమాండ్ కు తరలించినట్టు సీఐ తెలిపారు.

# బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత..



**రామగిరి మేజర్ న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత అని టింబక్టు కలేక్టివ్ సిబ్బంది పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని శ్రీహరిపురం గ్రామంలో టింబక్టు కలేక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో లీగల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు మహిళా లు మరియు వికలాంగులు పాల్గొనడం జరిగింది .ఈ సమావేశంలో వికలాంగుల చట్టాలు మరియు మేనరిక వివాహాలు వారి పడుతున్న బాధలు గురించి సంఘం పైన అవగాహనా నాటికను చేయడం జరిగింది. ఈ సమావేశానికి సుమారు 40 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మేనేజర్ జయశ్రీ, కోఆర్డినేటర్ గణేష్, ప్రతిభ అధ్యక్షుడు నాగరాజు మరియు మిలిత సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రాప్తాడు పోలీస్ స్టేషన్లో వాహనాల వేలం

**-19 వాహనాలు రూ .1,40,000 లకు వేలం**

**-19 వాహనాలు పూర్తిగా అందుబాటులోకి రాని వాహనాలు -సీఐ శ్రీ హర్ష**

**రాప్తాడు మేజర్ న్యూస్ :**జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో



పూర్తిగా అందుబాటులోకి రాని వాహనాలకు మంగళవారం వేలం పాట సజావుగా నిర్వహించి 19 వాహనాలకు రూ .1,40,000 నగదును ప్రభుత్వానికి జమ చేశామని సిఐ శ్రీహర్ష అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా అందుబాటులోకి రాని వాహనాలను గుర్తించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలంపాట ద్వారా విక్రయించామని సిఐ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నవీన్ ,భాస్కర్ తిప్పేస్వామి , తదితరులు పాల్గొన్నారు

# బిల్లుల కోసం ఉపాధి కూలీల ఎదురు చూపు

**అమడగూరు ,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధి కూలీలు గత మూడు నెలలు నుంచి బిల్లులు మంజూరు కాలేదు.. బిల్లులు చెల్లించండి మహాప్రభో అంటూ సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలకు మూడు నెలలుగా కూలీలు అందకపోవడంతో ఏం తిని బతకాలో.. పిల్లల్ని ఎలా పోషించాలో అర్థం కావడం లేదని ఉపాధి కూలీలు వాపోతున్నారు. ప్రభుత్వం , అధికారులు పనిచేసిన వెంటనే కూలీలకు వేతనాలు , సమాన పనికి సమాన వేతనం, ఉన్న ఊర్లోనే ఉపాధి, వలసలు నివారిద్దాం, గొప్ప గొప్ప మాటలు చెప్తారే కానీ, ఆచరణలు మాత్రం ఆ దిశగా అడుగులు వేయలేదని కూలీలు బహిరంగంగా వాపోతున్నారు. ఉపాధి పనులు చేసి పొట్ట నింపుకొని మనుకుంటే ఇలా నెలలు నెలలు బిల్లులు రాకపోవడం తో మా



కుటుంబాల ను ఎలా పోషించు కోవాలో అర్థం కావడం లేదని ఉపాధి కూలీలు వాపోయారు. బెంగళూరు హైదరాబాద్ తదితర పట్టణాలకు వలసలే శరణమన్నారు. ఇప్పటికైనా మా కడుపుకోతలను అధికారులు గుర్తించి మాకు బిల్లులు మంజూరు చేయాలని కూలీలు కోరుతున్నారు.

## పసుపులేటి రమేష్ అరెస్ట్..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రాత్రి మండలంలోని కొండకమర్ల ఏరియా లో కేసులలో నిందితుడిగా ఉన్న పసుపులేటి రమేష్ బాబు ను అరెస్ట్ చేసినట్లు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ముద్దాయిని కదిరి కోర్టు లో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు ముద్దాయిపై జిల్లాలోని పలు స్టేషన్ పరిధిలో అనేక చీటింగ్ కేసులు, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు సోషల్ మీడియా కేసులు నమోదయ్యాయి. కావున ఎవరైనా సోషల్ మీడియా లో రెచ్చగొట్టే విధంగా ఎవరిపై అయిన వ్యాఖ్యలు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం తో పాటు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు..



గుడిబండ మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా గుడిబండ మండలంలోని జమ్మలబండ పంచాయతీ పరిధిలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప త్రాగునీటి సమస్య తీరు మాత్రం మారలేదు జమ్మల బండ పంచాయతీలోని పలు గ్రామాల్లో ప్రజలు త్రాగునీరు లేక దాహంతో విలవిలాడుతున్నారు మాకు తాగునీటి సమస్య వెంటనే తీర్చండని మంగళవారం రోజు మడకశిర నుండి అమరాపురంకు వెళ్లే ప్రధాన రహదారిపైకి వచ్చి మహిళలు కాళి బిందెలతో రోడ్లపై బైఠాయించారు దీంతో వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ..మేము ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా నీటి సమస్య మాత్రం తీరలేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాకున్న నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.

## ఘనంగా బ్లూమూన్ స్కూల్ డే సంబరాలు




కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని గంగమ్మ మోరి ఎదురుగా ఉన్న బ్లూ మూన్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూల్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్ శివశంకర్ పాల్గొని క్రీడల్లో గెలుపొందిన, అకడమిక్‌లో సత్తాచాటిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు సురేంద్ర రెడ్డి, ఇంచార్జ్ మాధవరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రామాంజుల రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభోత్సవం




అగలి మేజర్ న్యూస్ :అగలి ఏపి మోడల్ స్కూల్ నందు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఆరవ తరగతి మరియు ఏడవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. బాల బాలికలలో దేశభక్తిని క్రమశిక్షణను పెంపొందించి వారిని సమాజసేవకులుగా తీర్చిదిద్దడానికి ప్రారంభించడం జరిగిందన్నారు. వీరికి సైనికుల వలె ప్రత్యేక దుస్తులు మెడలో ఒక స్కార్ఫ్ ఉంటుందన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నాగరాజు గుప్తా తమ సిబ్బంది మరియు అగలి మండలం 2 చంద్ర శేఖర్ నాయుడు, ప్రిన్సిపాల్ జాఫర్ , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యూటీ అండ్ వెల్నెస్ ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్ల పంపిణీ

అగలి మేజర్ న్యూస్ :అగలి పీఎం శ్రీ ఏపీ మోడల్ స్కూల్ లో మంగళవారం ఒకేషనల్ కోర్స్ బ్యూటీ అండ్ వెల్నెస్ ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్ విద్యార్థులకి పంపిణీ చేశారు. 10 రోజుల పాటు ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్న 10 వ తరగతి విద్యార్థులకి మరియు 11,12 వ తరగతి చదువుతున్న విద్యార్థులకి 2 చంద్ర శేఖర్ నాయుడు మరియు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జాఫర్ చేతులు మీదుగా సర్టిఫికెట్ లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో 2చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వోకేషనల్ కోర్సు వల్ల ఉపాధి , మంచిభవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యూటీ అండ్ వెల్నెస్ ఒకేషనల్ ఉపాధ్యాయురాలు ఆర్.నాగరత్నమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## జిసిఆర్ పాఠశాల వార్షికోత్సవం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రం లో కేరళ ఉపాధ్యాయు ల ఆధ్వర్యంలో కొనసా గిస్తున్న గజ్జల చెన్నారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ జోసెఫ్ ఆంథోని అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షికో త్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలతో అలరించారు. ఈ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి ఆర్టీవో శ్రీనివాసులు ,మండల విద్యాశాఖ అధికారి కృష్ణ నాయక్, స్థానిక సర్పంచ్ రహమతుల్లా , సర్పంచ్ గజ్జల సిద్ధార్థ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి కేరళ వారి ఆధ్వర్యంలో జి సి ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉన్నత స్థానానికి చేరుతుందని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విస్తృతంగా కార్డెన్‌సెర్చ్

### అల్లర్లు.. గొడవల జోలికి వెళ్ళకండి

### - డీఎస్పీ విజయ్ కుమార్



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:- పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ పర్యవేక్షణల పుట్టపర్తి రూరల్ పరిధిలోని పెడబల్లి గ్రామం, తాండ లో తండాలో పుట్టపర్తి రూరల్ సీఐ సురేష్ ఆధ్వర్యంలో, ఎస్ ఐ లింగన్న, పోలీసులు , సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు ఇళ్లను రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమం మదం అమ్మే నివాసాలను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో,16, బాటిల్ ను సీజ్ చేశారు. వాటితో పాటు లైసెన్సు లేని మూడు ఆటోలు 2 ,1 ,ద్విచక్ర వాహనం సీజ్ చేయడం జరిగింది. అనంతరం అనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని సి ఐ సూచించారు. పోలీసు ఇబ్బంది పాల్గొన్నారు.

## భవిత పాఠశాల విద్యార్థులకు పఠన సామగ్రి పంపిణీ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని భవిత పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రామానుజులు యాదవ్ పఠన సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ పి కుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పఠన సామాగ్రిని మంగళవారం పంపిణీ చేయడం ఆనందించదగ్గ విషయమని తెలిపారు. ఆత్మస్థైర్యంతో ముందుకు పోతే మీరు ఎందులోనూ తక్కువ కాద్గన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, రమణా నాయక్, రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఘనంగా వడి సలమ్మ మారెమ్మ ఉత్సవాలు

### - హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రవిశేఖర్ రెడ్డి



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని హరే సము ద్రం గ్రామంలో మంగళ వారం వడసలమ్మ మారెమ్మ ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రవి శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. తొలుతగా నాయకులు, గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలుకుతూ, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన అమ్మ వార్లకు అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరే సముద్రం పంచాయితీ సర్పంచ్ కరియన్న,నాగరాజు, ఈశ్వర్, నటరాజ్, జగన్నాథ్ రెడ్డి, ఫణి యాదవ్, అశోక్, మంజు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## గుడిబండలో పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి..



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మం డల పరిధిలోని పలు వ్యవసాయ పొలాలను మంగళవారం రోజు పర్యటించి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్,ఈ సందర్భంగా...ఆయన రైతులతో మాట్లాడుతూ పంటలకు ఉపయోగిం చే రసాయన ఎరువులు పురుగుమందులు లాంటివి సిఫారసు చేసినవి మాత్రమే ఉపయోగించాలని , రసాయన ఎరువులు వాడి రైతులు పండించిన విత్తనాలను వ్యవసాయ అధికారి వెంకటేష్ పరీక్షించారు.

## వడిసలమ్మ మారెమ్మ జాతరకు మాజీ ఎమ్మెల్యేకు ప్రత్యేక ఆహ్వానం..



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలం హరేసముద్రం గ్రామంలో నిర్వహించిన గ్రామ దేవతలైన వడిసలమ్మ, మారెమ్మ,జాతర ఉత్సవ మహోత్సవాల సందర్భంగా హరేసముద్రం గ్రామ ప్రజలు,టిడిపి,నాయకులు, కార్యకర్తలు, కలిసి మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే మద్దన కుంట ఈరన్నను ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 24వ తేదీ నుండి వేసవి సెలవులు ప్రారంభం..



మడకశిర మేజర్ న్యూస్: రాష్ట్రంలోని పాఠశాలలకు ఏప్రిల్ 24వ తేదీ నుండి జూన్ నెల 11వ తేదీ వరకు వేసవి సెలవులు ఉంటాయని తిరిగి 12 వ తేదీ స్కూల్లు ప్రారంభం అవుతాయని ప్రభుత్వ,ప్రైవేటు,పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను స్కూల్లు ప్రారంభించిన రోజే జూన్12న పాఠ్యపుస్తకాలను పంపిణీ చేస్తామని అంతేకాకుండా వేసవి సెలవుల్లో విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించి వేసవి సెలవులను గడపాలని అధికారులు తెలియజేశారు.

# ఆరోగ్య సమాజమే ప్రధాన లక్ష్యం : కలెక్టర్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఆరోగ్యమైన పిల్లలతో ఆరోగ్యమైన సమాజం నిర్మించడమే పోషణ అభియాన్ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడా ఆహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమాలలో పోషక వారోత్సవాలు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్వాడ పోషకాహార పక్షోత్సవాలు - 2019 లో భారత ప్రభుత్వం ద్వారా ప్రారంభించ బడినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 15 రోజులపాటు ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. పోషణ్ పఖ్వాడా 2025 అనేది మహిళలు మరియు పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్ ను నిర్మించే దిశగా ఒక అడుగు ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలతో పాటు సమాజాన్ని చైతన్య పరిచే దిశగా పలు అంశాలపై కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిపారు. పోషణ్ పక్వాడ వేడుకల నిర్వహణలో ముఖ్యంగా జీవితంలో మొదటి 1000 రోజుల సంరక్షణపై శ్రద్ధ వహించుట అనే విషయం గురించి ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలను




నిర్వహించడం జరుగుతుందన్నారు. గర్భిణీలు ఆరోగ్య సూత్రాలను పాటించాల్సి ఉందని అలాగే ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. గర్భస్థ దశ (270 రోజులు నుండి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల వరకు (365-365) ప్రత్యేక పోషహార సంరక్షణ గురించి అవగాహన కలిగి ఉండి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భం దాల్చిన మొదటి రోజు నుండే ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాల్సిన అవసరముంటుందన్నారు. అదే సమయంలో 4 సార్లకు తక్కువ కాకుండా ఆసుపత్రికి వెళ్ళి వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. పోషణ్ పఖ్వాడా ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలను ప్రోత్సహించడం ద్వారా బాల్యంలో ఊబకాయం నివారణపై కూడా దృష్టి పెడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై,ముఖ్యంగా జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజన తండాలలో పోషణ్ పక్వాడ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు జరిగాయి. చివరిగా పోషక వారోత్సవాల ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించారు. క్షేత్రస్థాయిలో ఐసిడిఎస్ శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న పోషణ పక్వాడ పోషక ఆహార స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు.

# ఒకే వ్యక్తి ఒకే హోదాలో రాజధానికి రెండోసారి శంకుస్థాపన

## - రాజ్యసభ మాజీ సభ్యులు ఎన్.తులసి రెడ్డి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత వైకాపా ప్రభుత్వం చేపట్టిన మూడు రాజధానుల విధానం కారణంగా రాజధాని లేని రాష్ట్రం అంటూ అవహేళన కు ప్రజలు గురికావడం జరిగిందని, కాగా నేడు ప్రజాభీష్టం పేరిట తిరిగి రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి మే 2 న ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేపట్టడం హర్షనీ యమైనా ఒకే కార్య క్రమాన్ని ఒకే వ్యక్తి రెండు సార్లు చేపట్టడం విడ్డూరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం రాజధాని లేని ఆంధ్రప్రదేశ్ కు ఆధునిక వసతులు, సౌకర్యాలతో రాష్ట్ర ప్రజలు గర్వపడేలా ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తామని 2015 అక్టోబర్ 22 విజయ దశమి నాడు ఉద్దండరాయుని పాలెం వద్ద ప్రజల సమక్షంలో



వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన మట్టి, పుణ్య నదుల నుండి సేకరించిన నీటితో ప్రధానమంత్రి హోదా లో నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రాజధాని నిర్మాణ పనుల పర్యవేక్షణ, రూపకల్పనలో ఐదు సంవత్సరాలు గడిచిపోగా, అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభిమతానికి వ్యతిరేకంగా పరిపాలన వికేంద్రీకరణ పేరిట మూడు ప్రాంతాల్లో మూడు రాజధానులు చేపడతామని పుణ్య కాలాన్ని గడిపివేశారు అన్నారు.

గత పది సంవత్స రాలలో రెండు ప్రభుత్వాలు మారిన రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి కాలేదన్నారు. పది సంవ త్సరాల అనంతరం తిరిగి మే 2 తేదీన రాజధాని నిర్మాణానికి నరేంద్ర మోడీ ప్రధాని హోదాలో శంకుస్థాపనకు రానుండడం ప్రజలను మభ్యపెట్టడా నికి అన్నారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ల రూపంలో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్ అహ్మద్, ప్రభాకర్, అనిల్ కుమార్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు భూమిపూజ

చిలమత్తూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో రైతులు తమ పొలాల్లోకి సులభంగా చేరుకునేందుకు నూతనంగా మట్టి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో భూమి పూజ నిర్వహించారు. పొలాలకు వెళ్ళేందుకు రహదారి సక్రమంగా లేని కారణంగా రైతులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మట్టి రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్థులు, రైతులు పాల్గొని టీడీపీ నేతలు లకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం వల్ల సాగుకు అనువైన రవాణా మార్గం అందుబాటులోకి రానుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్ రాజు, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పోషణ పక్వాడా అవగాహన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం -4లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పోషణ పక్వాడా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. పిల్లల తల్లిదండ్రుల సమావేశం లో పౌష్టిక ఆహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేసి ఈ పౌష్టిక ఆహార పదార్థాలు తినడం వలన కలిగే లాభాల గురించి వివరించి మంచి ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్తలు మాధవి, కె.వి. రామా, రమణమ్మ, మంజుల, నాగరత్నమ్మ, వెంకటమ్మ, రమాదేవి, తిమ్మమ్మ బాలింతలు గర్భవతులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన బొప్పాయి రైతులను ఆదుకోవాలి

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అప్పచర్ల సమీపంలో రైతు విరుపాక్షి రెడ్డి సాగుచేసిన బొప్పాయి పంట ఈదురు గాలులకు తీరం నష్టం చేకూర్చినందున ఆ రైతును ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని మండల సిపిఐ కార్యదర్శి వెంకట్రాముడు యాదవ్ సహాయ కార్యదర్శి రంగస్వామి పేర్కొన్నారు మంగళవారం నష్టపోయిన పంటలను వారితో పాటు నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొని పరిశీలించారు ఈదురు గాలులకు బొప్పాయి పంటనే కాకుండా చిని మామిడి సపోటా కలింగర రైతులు నష్టపోవాల్సి వచ్చిందని ఇలా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# పారిశుద్ధ్య, అభివృద్ధి పనులపై దృష్టి సారించండి

## - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో పారిశుద్ధ్య మెరుగునతో పాటు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులకు సూచించారు. నగరం లోని 37వ డివిజన్ లో మేయర్ మహమ్మద్ వసీం కమిషనర్ బాలస్వామి ,స్థానిక కార్పొరేటర్ అనిల్ కుమార్ రెడ్డిలతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో,పారిశుద్ధ్య పనులు,రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. అదే విధంగా రాంనగర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ క్రింద ఎన్ క్యాప్ నిధులు రూ,34 లక్షల వ్యయంతో చేపడుతున్న గ్రీనరీ పనుల డిజైన్ మ్యాప్ ను పరిశీలించి త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను మేయర్ ఆదేశించారు. అదే విధంగా డివిజన్ పరిధిలో రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు చేపట్టా లని, అవసరమైన ప్రాంతాల్లో కల్వర్టులు,రోడ్లు మరమ్మతుల కు అంచనాలు తయారుచేసి టెండర్లు పిలవాలని సూచించారు. రాంనగర్ పార్కులో చాలామంది వాకింగ్ చేస్తుంటారని, పార్కులో మెయింటెనెన్స్ చేస్తూ, పిల్లలు ఆడుకోవడానికి చిన్నచిన్న ఎక్విప్మెం ట్స్ మరమ్మతులు చేయించాలని అధికారులకు మేయర్ సూచిం చారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బిఎల్ నరసింహులు, షాకీర్, డిప్యూటీ ఇంజనీర్ సుభాష్ చంద్రబోస్, వైసీపీ నాయకులు చింతకుంట మధు,అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్, కమ్యూనిటీస్ సెక్రటరీలు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేష్ సచివాలయం సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి
# కేరాఫ్ కేతిరెడ్డి




**-తండ్రి పేరు పెట్టుకున్న కాలనీ కూడా అభివృద్ధి చేయలేని దుస్థితి**
**-నీ హయాంలో ప్రతి పనికి కమిషన్ లే కదా**
**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి హరీష్**
**-బీజేపీలోకి భారీగా చేరికలు.**

**ధర్మవరం మేజర్ న్యూస్:** తన తండ్రి పేరు పెట్టుకున్న కాలనీని కూడా అభివృద్ధి చేయలేకపోయిన అసమర్థ వ్యక్తి కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అని ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణం 11వ వార్డు బిజెపి నాయకులు లాయర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో 11వ వార్డు వైసీపీ పార్టీకి చెందిన బీసీ సామాజిక వర్గ నాయకులు నరేష్, హేమలత, నాగలక్ష్మి వారి అనుచర వర్గంతో కలిసి మంగళవారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ధర్మవరం బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి తన తండ్రి పేరు మీద కాలనీ ఏర్పాటు చేసినా, దానిలో కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. ధర్మవరం ప్రజలను కేతిరెడ్డి కబ్జాలు, దందాలతో ఇబ్బందులకు గురి చేశాడని చెప్పారు. గతంలో సీఎం రిలీఫ్ ఫండ్ పొందాలంటే నాయకుల సిఫార్సులతో పాటు కమిషన్లు చెల్లించాల్సిన పరిస్థితి ఉండేదని ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సత్యకుమార్ శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత అవినీతికి అడ్డుకట్ట వేశారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ ఫలాలు అందిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎదురైన దుస్థితులకు నిదర్శనంగా కేతిరెడ్డి కాలనీలో డ్రైనేజ్, రోడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా ఉన్నాయని విమర్శించారు. అవినీతికి మరో పేరు కేతిరెడ్డి పాలన అని కేతిరెడ్డి వాట్సాప్ కాల్స్ చేసి బీజేపీలో చేరుతున్న వారిని బెదిరించడం ప్రారంభించాడన్నారు. ఆ బెదిరింపులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, మా నాయకుడు సత్య కుమార్ యాదవ్ కనుసైగ చేస్తే మా కార్యకర్తలైన సత్యన్న సేన సిద్ధంగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ రోజు ధర్మవరానికి అభివృద్ధి తాలూకు రూపం కనిపిస్తోంది అంటే అది పూర్తిగా సత్యకుమార్ శ్రమ ఫలితమే అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్,జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్,రూరల్ మాజీ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు,శ్యామ్ రావ్, బిల్లే శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, చంద్రమౌళి,డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, నరప్పచిన్న లింగమయ్య,జగ్గ నాగరత్నమ్మ,వరలక్ష్మి, దేవి ప్రియా, విజయలక్ష్మి,రూప, తులసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## 24న గ్రామ సభలు నిర్వహించాలి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 24వ తేదీన మండలంలోని 19 గ్రామ పంచాయితీల్లో "మై పంచాయితీ" , " మై ప్రైడ్" థీమ్ తో గ్రామసభలు నిర్వహించాలని ఎంపీడీఓ కొండన్న తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామసభలు నిర్వహించే స్థలం, తేదీ తదితర వివరాలను ముందుగానే గ్రామంలో టాం టాం ద్వారా తెలియజేయాలని ఆయన పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ సమావేశాలకు సచివాలయ సిబ్బంది మొత్తం హాజరు కావాలని, గ్రామ సభలలో గ్రామీణాభివృద్ధి, స్థానిక స్వపరిపాలన, పారదర్శకత, ప్రజాస్వామ్యం పై చర్చ జరపాలని సూచించారు. గ్రామసభలకు సంబంధించిన తీర్మానాలు, ఫోటోలు కార్యాలయానికి పంపాలని ఆయన ఆదేశించారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను,
## వెలికి తీయడం కోసమే సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎక్స్ పో

**-అక్షయ స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్**

**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మతను వెలికి తీయడానికి చేసే ప్రయత్నమే సైన్స్ మరియు మ్యాస్ ఎక్స్ పో అని అక్షయ స్కూల్ కరస్పాండెంట్ సుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని పేరూరులోని అక్షయ ఈ టెక్నో పాఠశాలలో సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎక్స్ పో ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం, జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసే అనేక నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు చిట్టి చిట్టి చేతులతో చేసిన ఈ నమూనాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భవాని మాట్లాడుతూ సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎక్స్ పో విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను, దృక్పథాన్ని పెంచేందుకు ,శాస్త్రీయ పరిశోధనలకు నాంది పలికేందుకు దోహదపడుతుందన్నారు. అలాగే అనేక సమస్యలకు పరిష్కారాన్ని చూపేదే సైన్స్ అని ఆమె వ్యాఖ్యానించారు.ఈ సంధర్భంగా సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎక్స్ పో లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పిలవబడే మేడేను విజయవంతం చేయండి అంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ కార్మిక ఉద్యమం కార్మికుల హక్కులను స్మరించుకునేందుకు మే ఒకటో తేదీన జరుపుకుంటాం. ఇది అమెరికాలోని చికాకో నగరం హే మార్కెట్లో 16 నుండి 18 గంటలు పని చేయించుకుంటున్న సమయంలో 8 గంటల పని దినాల కోసం 1886 సంవత్సరంలో మే 1 తేదీన సమ్మె మొదలైంది. మే 4వ తేదీన శాంతియుతంగా జరుపుకుంటున్న నిరసన కార్యక్రమంలో గుర్తు తెలియని వ్యక్తి బాంబు విసిరినప్పుడు అమరులైన కార్మికుల రక్తంలో ఒక కార్మికుడు చొక్క విప్పి ఆ రక్తంలో తడిపి ఎగరవేసిన జెండానే ఈరోజు మనమంతా ఎర్రజెండాగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక జెండాగా గుర్తుచేసుకుంటున్న ఎర్రజెండా వేసుకుంటున్నారు. మనదేశంలో 1920 సంవత్సరంలో ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ ఏర్పడింది. భారతదేశంలో మొదటిసారిగా కార్మిక దినోత్సవాన్ని 1923లో జరుపుకున్నారు. 1991 నుండి సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచకరణ పేరుతో కార్మిక చట్టాలను ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తూ వాటిని అమలు సక్రమంగా చేయలేదు దాని వలన కార్మికులు చాలా నష్టపోయినారు. 1991 వరకు జీతాలు 30% గా ఉన్నవి ప్రస్తుతం 10 శాతం లోపు ఉన్నాయి పని 8 గంటల ఉన్న పనిభారం 86% నుండి పని ఒత్తిడి 140 శాతం పెరిగింది. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే చట్టాలు చేయాలని దేశంలో కార్మిక చట్టాలను చాలా పటిష్టంగా ఉన్నాయని వాటిని మార్చండి అని పెట్టబడుదారులు అనగానే రాజకీయ నాయకులు ప్రజల తరపున ఆలోచించాల్సింది పోయి పెట్టుబడిదారులకు తరపున వకల పుచ్చుకొని 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్పు చేశారు. కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మే 1న కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కరణ్, మనీ, రాజు, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో శాంతిభద్రతలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటాం

**-ఎస్సై సుధాకర్ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** గ్రామాలలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసు వ్యవస్థ అవసరమైన చర్యలు తీసుకుంటుందని రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్ఐ సుధాకర్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో ఏవైనా గ్రామ దేవతల పూజలు, గ్రామోత్సవాలు, దేవాలయ ప్రారంభోత్సవాలు, అలాగే వాటి సందర్భంగా నిర్వహించబోయే చెక్కభజనలు, డ్రామాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించదలచినపుడు, ఆ వివరాలను ముందుగానే రామగిరి పోలీస్ స్టేషన్‌కి తెలియజేయవలసిందిగా మనవి చేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామాలలో సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు మీ సహకారం అత్యంత అవసరం అని ఎస్ఐ సుధాకర్ యాదవ్ రామగిరి మండల ప్రజలను కోరారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే ఉత్తమ బోధన

**- హెడ్మాస్టర్ మేరీ వరకుమారి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ఉత్తమ బోధన విద్యార్థులకు తప్పక అందించడం జరుగుతుందని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి కొత్తపేటలోని పలు వార్డులలో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు చేర్పించాలని కోరుతూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మేరీ వర కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో ప్రత్యేకతలను వివరిస్తూ నూరు శాతం ఇంగ్లీష్ మీడియం లో బోధన అడ్మిషన్ ఫీజు కూడా లేదని వారు స్పష్టం చేశారు. విద్యార్థులకు ఆనందంగా ఆరోగ్యంగా ఒత్తిడి లేకుండా చదువుకునేలా ప్రోత్సహించడం మా పాఠశాల ప్రత్యేకత అని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వ బడులలో చదువులు మీ పిల్లల జీవితానికి వెలుగులు అవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మేడే జయప్రదం చేయండి

**కార్మికులకు పిలుపునిచ్చిన సిపిఐ డివిజన్**
**కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా నాయకులు రమేష్**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** 103వ మేడే జయప్రదం చేయాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా నాయకులు రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు ఏఐటీయూసీ జిల్లా నాయకులు కామ్రేడ్ సీ రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పిలవబడే మేడే దినోత్సవం ప్రపంచ కార్మిక ఉద్యమం మరియు కార్మికుల హక్కులను స్మరించుకునేందుకు మే ఒకటో తేదీన జరుపుకుంటాం. మే 1న కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కరణ్, మనీ, రాజు, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాల వల్లనే మాతా శిశుమరణాలు




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బాల్య వివాహాలు చేయడం వల్లనే మాతా, శిశుమరణాలు సంభవిస్తున్నాయని ఆవులదట్ల పీహెచ్సీ వైద్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మండలంలోని టి.వీరాపురం గ్రామ సచివాలయం లో బాల్య వివాహాల నిర్మూలన చట్టం, బేటీ బచావో, బేటీ పఢావో, లింగనిర్ధారణ నిరోధక చట్టంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన తరువాతే బాలికలకు వివాహాలు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య బోధకుడు కె.ఎల్. నారాయణ, సూపర్ వైజర్ రామాంజినేయులు, ఏఎన్ఎంలు పార్వతి, ఆదిలక్ష్మి, మారుతేశ్వరి, అంగన్ వాడీ కార్యకర్తలు రాధ, హేమలత, సరస్వతి, ఆశా వర్కర్లు శైలజ , ఆస్మారాణి , గ్రామస్థులు, విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎనిమిది రకాల పాఠశాలల ఏర్పాటు విధానాన్ని తక్షణమే విరమించుకోవాలి...

### - ఏపీటీఎఫ్ డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణల పేరిట జీవో నంబర్ 117 తో ప్రయోగాలు చేసి విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా చేస్తున్న పాఠశాల రిస్ట్రక్చర్ స్వరూపం గ్రామీణ విద్యారంగాన్ని మరింత బలహీనపరిచేలా ఉందని.. తక్షణమే పాఠశాల విద్యాశాఖ ఎనిమిది రకాల పాఠశాలల ఏర్పాటు విధానాన్ని విరమించుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాయల్ వెంకటేష్, సిరాజుద్దీన్ లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విద్యాశాఖ ఏడిని కలిసి వినతి పత్రం సమర్పించారు. విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యల గురించి విన్నవించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, నాయకులు పట్నం శ్రీనివాసులు, ఈశ్వరయ్య తిప్పే స్వామి హనుమంతు రామాంజనేయులు రంగానాయుడు చిదంబరయ్య మన్సూర్ షెక్షావలి, ఆరిఫ్ కరీముల్లా వీరాంజనేయులు ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతాలలోనే వేతనాలు వేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోనీ మున్సిపల్ స్కూల్ స్వీపర్లు , వాచ్మెన్ల కు కనీస వేతనాలు వేయాలని నగర పాలక సంస్థ నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి కి మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ స్వీపర్లు,వాచ్మెన్లతో ఫుల్ టైం పనిచేయించుకుంటూ పార్ట్ టైం వర్కర్లుగా రూ .4 వేల రూ వేతనం ఇస్తూ అది కూడా నెలల తరబడి బిల్లులు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.కొంతమంది కార్మికుల వేతనాలు స్కూల్ హెచ్ఎం ఖాతాల్లో పడడం వలన కార్మికులు రకరకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు.వేతనాలు హెచ్ఎం లు సరిగా ఇవ్వక ఇష్టానుసారం కార్మికులను మారుస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. స్కూల్ స్వీపర్లు,వాచ్మెన్లు 1994 సం,,కు 10 సం,,లు పూర్తి అయిన వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, నాయకులు అసేన్, నాగభూషణ, కుళ్ళాయప్ప, శివా, నాగేంద్ర బాబు, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి వీఆర్ఏ ప్రసాద్ మృతి తీరని లోటు

### - సంస్మరణ సభలో వక్తలు

నల్లమాడ ,మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ రెడ్డి పల్లి ప్రసాద్ ఇటీవల ముదిగుబ్బ మండలం లోని ఎనుముల వారి పల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏలు తహసీల్దార్ అధ్యక్షతన సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిపల్లి వీఆర్ఏ ప్రసాద్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పలువురు వక్తలు కొనియాడారు. వారు మాట్లాడుతూ ప్రసాద్ వీఆర్ఏ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని, చిన్న వయసు లోనే గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండేవారని, కార్యాలయంలో సైతం అధికారులకు అందుబాటులో ఉండి మన్నలు పొందిన వారిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రంగ నాయకులు, డిప్యూటీ తహసీల్దార్ సునీత, వీఆర్ఏల రాష్ట్ర సంఘం అధ్యక్షులు పెద్దన్న, ఏఎస్ఓ హరి ప్రసాద్ రెడ్డి, వీఆర్ఏలు మండల అధ్యక్షులు నరసింహులు, ఉపాధ్యక్షులు హైదరవల్లి నల్లమాడ, బాబు, నారాయణమ్మ, నాగప్ప, ప్రసాద్, మహబూబ్ బాషా, రామాంజనేయులు, సతీష్, ఆనంద్, శ్రీనివాసులు, జిలాన్ భాష, మణి, పద్మ, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# అంతా మా ఇష్టం...

- గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులలో నిర్వాహకులు ఇష్టారాజ్యం
- పచ్చని చెట్లు తొలగిస్తున్న పట్టించుకోని అటవీ శాఖ అధికారులు
- కొండల్లో గుట్టల్లో తోడేస్తున్న పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు
- బ్లాస్టింగ్‌లతో బెంబేలెత్తున్న గ్రామీణ ప్రజలు





**నల్లమాడ ,మేజర్ న్యూస్ :** నేషనల్ హైవే రోడ్లు ఏర్పాటు తో ఆయా ప్రాంతాల్లో అభి వృద్ధికి చిహ్నాలుగా ఉంటాయనడంలో సందేహం లేదు. అయితే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులలో ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ మట్టిని తవ్వి పర్యావరణానికి హాని కలిగించే విధంగా చేస్తుండడంతో అటవీ ప్రాంతంలో ఉన్న జీవ మృగాలకు అనేక ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొంది. అందులో భాగంగానే నల్లమాడ మండలంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుకు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మండలం పరిధిలోని ఓబులదేవరచెరువు మండల శివారు బొంతల పల్లి నుండి ముదిగుబ్బ మండలం ఎనుము ల వారి పల్లి వరకు ఈ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అత్యధికంగా నల్లమాడ మండలంలోని రైతులు భూములు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా గ్రీన్ ఫీల్డ్ హైవే కి ఆనుకొని రిజర్వ్ ఫారెస్టు కొండ గుట్టలో భూములు అధికంగా ఉన్నాయి. దీనిని ఆసరాగా చేసుకుని అడిగే నాథుడు లేడన్న తమకు ఇష్టం వచ్చినట్లు కొండల గుట్ట లోనూ చిన్న, చిన్న చెరువుల్లోనూ ప్రమాదకర స్థాయిలో మట్టిని తవ్వి తరలించడం జరుగుతోంది. అంతే కాకుండా ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో అనేక చెట్లను జెసిబి, పెద్దపెద్ద హిటాచి వాహనాలతో కూల్చి వేసి పర్యావరణానికి హాని కలిగించే విధంగా ఈ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే మాకు ప్రభుత్వమే అనుమతి ఇచ్చిందని మీకు ఇష్టం వచ్చినట్లు ఫిర్యాదు చేసుకోమని సంబంధిత రోడ్డు నిర్వా హకులు పేర్కుంటు న్నట్లు తెలుస్తోంది. వంకర కుంట, చెరువువాండ్లపల్లి మార్గమ ధ్యంలో కంకర మిషన్ ఏర్పాటు చేసి ఇష్టం వచ్చినట్లు బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నారు. దీంతో అటవీ ప్రాంత సమీపంలో ఉన్న మూగజీవాలు జింకలు ,అడవి పందులు, ఎలుగుబంట్లు, ఇతర మూగజీవాలు భయభ్రాంతులకు గురై అక్కడి నుంచి బయటికి వెళ్లి ప్రమాదాలకు గురైన సంఘటన కూడా జరుగుతున్నాయి. వీటిని చూస్తున్న ఉన్నతాధికారులు ఏమి తెలియనట్లు వ్యవహరించడం లో ఆంతర్యం ఏమిటని మండల వాసులు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా గ్రీన్ ఫీల్డ్ హైవేకి అనుకొని పొలాల ఉన్న రైతులు వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకొని మీ భూములను చదును చేస్తామని వారికి తెలిపి ఆ పొలాల్లో ఎత్తైన గుంతలు తీసి భూములు సైతం పనికి రాకుండా చేస్తున్నట్లు ఆరోప ణలు ఉన్నాయి. ఈ ప్రాంతానికి సమీపంలో అడవి జీవ జంతువులు రావడానికి సైతం భయభ్రాంతులకు గురి బతుకు జీవుడా.. అంటూ మరో ప్రాంతానికి వలస వెళ్లడం నిత్యం కనబడుతోంది. ఈ అటవీ ప్రాంతంలోని మూగజీవాలు బ్లాస్టిం గ్లు, రోడ్డు నిర్మాణంతో అనేక ప్రమాదాల గురై మృతి చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇవి అన్ని తెలిసిన అటవీశాఖ అధికారులు నోరు మెదపకపోవడం ఆశ్చర్యం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇదే విధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో పర్యావరణానికి ముప్పు కలిగి ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల అక్రమ మట్టి త్రవ్వ కాలపై విచారణ నిర్వహించి అక్రమాలకు పాల్పడిన గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు.

## ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు సౌండ్ సిస్టమ్స్ వితరణ



నల్లమాడ, మేజర్ న్యూస్ : చదివిన పాఠశాలను గుర్తుంచుకొని అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం సమావేశమై యోగ క్షమాలను అడిగి తెలుసుకుని పూర్వపు మిత్రులను కలుసు కోవడం జరిగింది. పూర్వపు విద్యార్థులు పాఠాలు నేర్పిన గురువులకు పాదాభి వందనం చేసుకొని వారిని సన్మానించి వారి యొక్క గొప్పతనాన్ని కొని యాడడంతో పాటు విలువలు వారిచ్చిన సలహాలు, సూచ నలు మేరకు నేడు ఉన్నత స్థానాల్లో కొంతమంది తమ పాఠశాలకు మా గుర్తుగా పాఠశాలలో సభలు సమావేశాలు జరుపుకునే సమ యంలో లేకపోవడం చేత వాటిని 40 వేల రూపాయలు వెచ్చించి సౌండ్ సిస్టం మైక్ సెట్ అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జంషద్ కు అందజేసినట్లు తెలిపారు. పూర్వపు విద్యార్థులు నానబాల నాగరాజు, మోతిలాల్ టెంటు శ్రీనివాసులు, ఫయాజ్, బషీర్, జయప్ప, ఆంజ నేయులు, పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో ప్రవేశం కోసం బాలికల నుండి దరఖాస్తుల స్వీకరణ

శింగనమల మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించనున్న కేజీబీవీ టైప్ 4 జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఉన్న హాస్టల్ నందు ప్రవేశాల కోసం బాలికల నుండి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ జయమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శింగనమల జెడ్పీ హైస్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న బాలికల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలియజేశారు. బాలికలు ప్రధానోపాధ్యా యులు ప్రిన్సిపాల్ ధ్రువీకరించ బడిన స్టడీ సర్టిఫికెట్ ,ఆధార్ కార్డు జిరాక్స్ , ఫోటోలు జత చేసి హాస్టల్ పాఠశాల కార్యాలయం లేదా హాస్టల్ వార్డేన్ కు అందజేయవలసినదిగా కోరడమైనది. ఈకార్యక్రమంలో ఎంఈఓలు నరసింహారాజు,శివప్రసాద్ , హాస్టల్ వార్డేన్ జయమ్మ,ట్యూటర్ శిరిషా,ఎంఆర్పీ సిబ్బంది శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ పాఠశాలలో నాన్ టీచింగ్ ఉద్యోగాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలకు సంబంధించి నాన్ టీచింగ్ ఉద్యోగాల కోసం సమగ్ర శిక్ష అనంతపురం వారి ఆదేశాల మేరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏంఈఓ నరసింహారాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ టైప్-3 శింగనమల నందు హెడ్ కుక్ 1,అసిస్టెంట్ కుక్ 3, వాచ్ మెన్ 1, స్వీపర్ 1,మరియు కేజీబీవీ టైప్ - 4, హాస్టల్ శింగనమల జెడ్పీహెచ్ హైస్కూల్ నందు చౌకీదార్ 1, హెడ్ కుక్ 1, అసిస్టెంట్ కుక్ 1, మొత్తం 9 పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలియజేశారు. ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తు పూర్తి చేసి సమర్పించాలని తెలియజేశారు. 01-07-2024 నాటికి 42 సంవత్సరాల వయస్సు ,ఎస్సీ,ఎస్టీ,ఈడబ్ల్యూయస్ వారికి 47 సంవత్సరాలు, వికలాంగులు వయో గరిష్ట పరిమితి 52 సంవత్సరాలు,మాజీ సర్వీస్ మహిళలకు 45 సంవత్సరాలు వుండవలెనని తెలియజేశారు. ఈ పోస్టులన్నిటికి శింగనమల మండల మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవలెనని తెలియజేశారు.

## రేపటి నుంచి ఉపాధ్యాయుల మెడికల్ సర్టిఫికెట్ల పరిశీలన

### - నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో క్యాంపుల నిర్వహణ

### - 24 నుంచి 26 వరకు వెరిఫికేషన్


అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈనెల 24వ తేదీ నుంచి ఉపాధ్యాయుల కు సంబంధించిన మెడికల్ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో పొందిన మెడికల్ సర్టిఫికెట్లకు సంబంధించి వాటి వివరాలు, ప్రస్తుతం వారు పొందుతున్న వైద్యానికి సంబంధించిన వివరాలు, రోగులను తీసుకొని మెడికల్ వెరిఫికేషన్కు హాజరుకావాలని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు క్యాంపులు కొనసాగుతాయన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఐదు కౌంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిలో భాగంగా క్యాన్సర్ కు డి ఈ ఐ సి కేంద్రం, పీడియాట్రిక్స్, సైకియాట్రిక్, ఆర్థోపెడిక్స్ కు సంబంధించి బర్న్స్ వార్డ్, సూపర్ స్పెషాలిటీ స్పెషలిస్టులు మరియు మెడికల్ కు సంబంధించి సైకియాట్రిక్ వార్డు, విజువల్లి ఛాలెంజేడ్ వారికి ఆప్తమాలజీ వార్డ్, హియరింగ్ ఎంపైర్ వారికి ఈఎన్టీ వార్డ్ లలో మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. 24వ తేదీ అనంతపురం జిల్లాకు సంబంధించిన ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు. 25వ తేదీ శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు, 26వ తేదీ మొదటి రోజు రెండవ రోజు హాజరుకాని ఆయా జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులకు మెడికల్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. వీటిని అత్యంత ప్రామాణికంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



తనకల్లు, మేజర్ న్యూస్:మండల పరిధిలోని ఈతోడు గ్రామంలో వ్యవసాయ, వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ కుమారప్ప మాట్లాడుతూ శివశక్తి గ్రామైక్య సంఘం ఆధ్వర్యం లో ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక లు గురించి, ఘనజీవామృతం, ద్రవ జీవామృతం, ఏ మోడల్ అలాగే పెరటి తోటలు, ప్రకృతి వ్యవసాయంలో పాటించాల్సిన పద్ధతుల వివరించారు. అనంతరం ఆదర్శ రైతు కిష్టప్పను దృశ్యాలు వ, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో దామోదర్ రెడ్డి, ఈశ్వరప్ప,రామాంజనేయులు, రత్నమ్మ, శంకర రెడ్డి, వేదవతి, గంగాదేవి,సుభాషిణి, మల్లీశ్వరి వివో లీడర్లు, సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం నూతన కమిటీ ఏర్పాటు



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మంగళవారం పిడిఎస్యు విద్యార్థి సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా 15 మందితో పి డి ఎస్ యు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షునిగా ధనుంజయ, కార్యదర్శిగా హర్షద్ ను ఎన్నిక చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి మా వంతు పోరాటాలు నిర్వహిస్తారని అదేవిధంగా ప్రభుత్వ ఐటిఐ కి సొంతభవనాలు , సౌకర్యాలు ఏర్పాటు కొరకు భవిష్యత్తు లో పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి నందీష్, నాయకులు విక్రమ్ ,బాలాజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను విడనాడాలి..

నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ : మండలం లోని గౌకనపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 18 వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఘటన తో విద్యార్థుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురై విద్యార్థులు బడికి పంపక పోవడం బిజెపి నాయకులు షేక్ సమీవుల్లా కల్పించుకుని ఉపాధ్యాయులు, మండల స్థాయి అధికారులతో చర్చించి గౌకనపల్లి ప్రభుత్వ పాఠశాలలో మూఢ నమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారెడ్డి గ్రామానికి విచ్చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు, యువతకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించి ఇలాంటి వాటిని నమ్మి విద్యార్థుల భవిష్యత్తును పాడు చేయద్దని, పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా, ఉపా ధ్యాయులు, మాజీ సర్పంచ్



రామ గంగి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గురువు రెడ్డి, మాజీ వి ఆర్ ఏ ఓబులరెడ్డి , రఘు రెడ్డి, రాజా రెడ్డి, పెద్ద బయప్ప, సూరయ్య స్వామి, బిజెపి నాయకులు యం షమీవుల్లా, షేక్ మహబూబ్ బాషా, టీడీపీ నాయకులు హనుమంత రెడ్డి, స్కూల్ చైర్మన్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా నలంద స్కూల్ 9వ వార్షికోత్సవ సంబరాలు



పామిడి. మేజర్ న్యూస్ పట్టణంలోని బీసీసీ రోడ్డులో గల నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ 9వ వార్షికోత్సవ సంబరాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ యుగంధర్ మాట్లాడుతూ మాతృభాష తెలుగు తోపాటు ఆంగ్లం భాష కూడా నేటి తరానికి ఎంతో ప్రాముఖ్యమని, ఆంగ్ల భాష సంపూర్ణంగా క్షుణ్ణంగా నేర్చుకుంటే అంతర్జాతీయంగా జీవించడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మనిషి మనుగడకు నేడు ఆంగ్ల భాష అవసరం అన్నారు. తదుపరి విద్యార్థుల చే ఆటలు,పాటలు,విద్యార్థుల ప్రగతిని ప్రావీణ్యతను ప్రదర్శనల రూపంలో కనబరుస్తుంటే విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవంటే అతిశయోక్తి కాదు అంతగా మురిసిపోయారు. తిలకించిన వారందరూ నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ అయిన రవి అభినందనలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితర ప్రజలు పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసు అపహరణ



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఐ.తొనసనపల్లి గ్రామంలో సోమవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న అఖిల మెడలోని బంగారు మాంగల్యం చైన్ ను దొంగలు అపహరించుకుని వెళ్లారు. ఇటీవల అఖిల తన పుట్టింటికి ఐ.తొ నసనపల్లి గ్రామానికి రాగా వేసవి కాలం కావడంతో ఇంట్లో వాకిలి తెరిచి నిద్రిస్తుండగా 40 గ్రాముల బంగారు మాంగళ్యం చైనును ఎత్తుకొని వెళ్ళినట్లు అఖిల తెలిపింది. అఖిలను కర్ణాటక రాష్ట్రం సిరా తాలూకా పట్ట నాయక పల్లి గ్రామ సమీపానగల ఈర్గానల్లి గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు.. అఖిల బాలింత కావడంతో కొన్ని రోజులుగా పుట్టింటిలో నివాసం ఉండేది. భర్త ఊరిలో ఉండగా అమ్మానాన్న లు మేకల, గొర్రెల దొడ్డి దగ్గర నిద్రిస్తుండగా ఈమె ఇంటిలో ఒక్కతే ఇంట్లో నిద్రలో ఉండగా దొంగలు దోచుకెళ్లారు. ఈ మేరకు అగళి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది.

## మండల టాపర్‌గా సాకే కేతన సింహ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మండలానికి చెందిన సాకే కేతన సింహ 981 మార్కు లతో అగ్రస్థానంలో నిలిచారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్ఏ రూప, సురేష్ దంపతులకు కుమార్తె కేతన సింహ మండల టాపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండ ల టాపర్ గా, అత్యధిక మార్కులు రావడం చాలా సంతోషంగా ఉంది. మా తల్లిదండ్రుల ఆశయం మేరకు ఉన్నత చదువులు చదవాలన్న తన ధ్యేయమని విద్యార్థిని తెలిపారు. అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థినిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## నేడు ఒడిసి లో ప్రజా సమస్యల ఫిర్యాదు వేదిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాలు తో పాటు గ్రామ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కార కారం కోసం ప్రతి బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లో కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అందులో భాగంగా నేడు మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సైతం హాజరుకానున్నట్లు వివరించారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ఫిర్యాదు చేయవచ్చని టిడిపి నాయకులు తెలిపారు. . అలాగే మధ్యాహ్నం మూడు గంటలకు పోలీస్ చెరువు విద్యుత్ సబ్ స్టేషన్ లో వ్యవసాయ రంగానికి సంబంధించిన ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ప్రారంభించనున్నట్లు వివరించారు. ఆపై వశిష్ట ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నిర్వహిస్తున్న పాఠశాల వార్షికోత్సవం వేడుకల్లో సైతం ఎమ్మెల్యే పాల్గొంటారని టిడిపి నాయకులు తెలిపారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పదవీ విరమణ పొందిన హెచ్‌ఎంకు ఘన సన్మానం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని గంగిరెడ్డిపల్లి లో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మైనుద్దీన్ పదవీ విరమణ పొందారు. మంగళవారం పదవీ విరమణ సన్మాన సభను ఏర్పాటు చేయగా..యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, కదిరి ఎంఈఓలు చెన్నకృష్ణ, ఓబుల్ రెడ్డి , యుటిఎఫ్ జిల్లా కోశాధికారులు డి శ్రీనివాసులు , చెన్నూరు తాహిర్ వలి, వివర్స్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మైనుద్దీన్ 34 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆయన కృషి అమోఘం అంటూ కొనియాడారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం హెచ్ఎం మైనుద్దీన్, షమీం దంపతులను పూలమాలలు వేసి దృశ్యాలవులు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుబ్బారెడ్డి మధు రెడ్డి రాజేష్ మల్లికార్జున ఆజం భాష సునీల్ కుమార్ సంతోష్ కుమార్, త్రిమూర్తి రామ్మోహన్ రవి నాయక్, హెచ్ఎం మైనుద్దీన్ కుమారులు యాసీన్, వసీం, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్న వారిలో ఉన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు స్పెషల్ డ్రైవ్

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో మోడల్ ప్రైమరీ పాఠశాల తంగేడు కుంట, బలిజ పల్లి ప్రాథమిక పాఠశా లల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం అడ్మిషన్ డ్రైవ్ చేస్తూ విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో వున్న సదుపాయాలు వారికి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల డ్రైవ్ ప్రారంభమైన సందర్భంగా బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండే విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని, తంగేడు కుంట ప్రాథమిక పాఠశాల మోడల్ ప్రైమరీ పాఠశాలల గా మార్పు చెందిందని ఈ పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిగా ప్రభుత్వాన్ని నియామకం చేపడుతున్న సందర్భంగా మోడల్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల ను చేర్పి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తంగేడు కుంట ప్రధానోపాధ్యాయులు వెంకట చలమయ్య, బలిజ పల్లి ప్రధానోపాధ్యాయులు కట్టుబడి గౌస్ లాజమ్ అన్నారు. భాగంగానే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టోపివలి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్సీసీ సామగ్రి అందజేత



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం ఎన్సీసీ సామాగ్రిని ప్రధానోపాధ్యాయుడు రామ్ కుమార్, ఈఓ గో పాల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్సీసీ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ప్రథమ సంవత్సరం ఎన్సీసీ విద్యార్థులకు యూనిఫాం, ట్రాక్ సూట్, టీ షర్టు, డీఎంఎస్ మా, పీటీ షూతో పాటు ఇతర ఎన్సీసీ సామాగ్రి అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎన్సీసీ అధికారి రామాంజనేయులు, మాజీ సైనికోద్యోగి లక్ష్మినారాయణ, పాఠశాల పూర్వ విద్యార్థులు పట్రా శ్రీనివాసులు, షఫీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



తలుపుల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కుర్లి గ్రామ శివారులో హెచ్.ఎన్. ఎస్ ఎస్ కాలు సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు దాడి చేసి 8 మందిని అదుపులో తీసుకొని 11,700 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై నరసింహుడు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన పేకాట ఆడుతున్న తమకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై చెప్పారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సాయి నగర్ కు చెందిన నిరుద్యోగి రమణ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న 10వ తరగతి 2003 బ్యాచ్ స్నేహితులు తమ వంతుగా 26 వేల రూపాయలు మృతిని తండ్రి చలపతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు రమణ పేదరికంలో ఉన్న మంచి చదువులు చదివి డీఎస్సీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ వేమ నారాయణ, జనసేన మండల అధ్యక్షులు కె.వి. రమణ, ఉపా ధ్యక్షులు శ్రీనివాసులు, బీజేపీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, నల్లచెరువు బీజేపీ మండల అధ్యక్షులు వేమనారాయణ, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** కర్ణాటక మద్యమ్ అక్రమ రవాణా, నాటు సారా తయారీ, బెల్ట్ షాపుల నిర్వహణ చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఉమ్మడి జిల్లా, నాగమద్దయ్య పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వారి కార్యాలయం లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య జిల్లాలో నాటుసారా నిర్మూలన కోసం , ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం నవోదయం 2.0 అమలు తీరును సమగ్రంగా సమీక్షించారు. అందులో భాగంగా పాత నేరస్తులను, అనుమానితుల పై నిఘా ఉంచాలని వారిని బైండోవర్ చేసి వారు మరలా నాటు సారాయి కేసుల్లో పట్టుబడితే లక్ష, జరిమానా చెల్లించేలా కఠినంగా వ్యవహరించాలని , చట్టానికి వ్యతిరేకంగా నాటుసారా తయారుచేసిన, రవాణా చేసిన పి.డి. యాక్టు చట్టం ప్రయోగించేందుకు పేర్లు ప్రతిపాదించాలని తెలిపారు. ఈ సందర్భంగా నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లం నిల్వల పై నిఘా ఉంచి బెల్లం విక్రయదారుల పై నిఘా ఉంచి వారికి నాటు సారా తయారీదారులకు బెల్లం సరఫరా చేసినట్లయితే నాటుసారా కేసుల్లో బెల్లం విక్రయదారులను కూడా చేర్చాలని ఆదేశించారు. .గ్రామాల్లో విస్తృతంగా నాటుసారా పై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అటవీ శాఖలను సమన్వయం చేసుకొని అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లో నాటుసారాకు బానిసలైన వారిని గుర్తించి వారికి డి-అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించి వారు కోలుకునే విధంగా చర్యలు తీసుకొని వారికి పునరావాస చర్యల్లో భాగంగా వారికి ఉపాధి మార్గాలు కల్పించుటకు ప్రతిపాదనలు తయారుచేయాలని జిల్లాలోని ఇన్స్పెక్టర్లందరికీ తెలియజేశారు. నాటు సారా మానుకుని ఇతర ఉపాధి లేని వారికి జీవనోపాధి కల్పించేలా ప్రతిపాదనలు తయారు చేయమని ఆదేశించారు.శ్రీ సత్య సాయి జిల్లాకు కర్ణాటక సరిహద్దు ప్రాంతం ఎక్కువగా ఉన్నందున కర్ణాటక నుండి మద్యం రవాణా సులువుగా అవుతుందని దానిని నిరోధించాలని, ఇంటెలిజెన్స్ వ్యవస్థను పెంపొందించుకుని కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో కర్ణాటక మద్యం మన జిల్లాలోనికి రవాణా కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పై కఠిన చర్యలకు ఆదేశించారు. అందరూ ఇన్స్పెక్టర్లు కర్ణాటక మద్యం రవాణా నిలువరించుటకు ఎప్పటికప్పుడు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకొని పూర్తిగా నిర్మూలించాలని ఆదేశించడ మైంది.జిల్లాలో కల్తీ కల్లు పూర్తిగా నిర్మూలించాలని, ఎక్కడ కూడా కల్తీ అనే మాట వినపడకూడదని హెచ్చరించారు. తరచూ కల్లు దుకాణాల్లో శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కి పంపి రిపోర్టులు తెప్పించుకొని కల్తీ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించడమైనది. సమీక్షా సమావేశంలో మద్యం బెల్టుషాపుల నిర్మూలించుటకు ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఎక్కడా కూడా బెల్టు షాపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. మద్యం షాపులు, బార్ల నందు ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా నిరంతరం తనిఖీలు చేయాలని ముఖ్యంగా ఎమ్మార్పీ , సమయ పాలన లో ఉల్లంఘనలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఇన్స్పెక్టర్లు అందరూ నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించుటకు వేగంగా చర్యలు తీసుకోవాలని, కోరారు. సమీక్ష సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి గోవింద్ నాయక్, శ్రీ సత్య సాయి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహులు మరియు ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ , పుట్టపర్తి ఇన్స్పెక్టర్ నాగరాజు , జిల్లాలోని అన్ని స్టేషన్ల సిఐలు పాల్గొన్నారు.

# విప్లవ నాయకుడు లెనిన్ జయంతి వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్:పట్టణంలోని సిపిఎం కార్యాలయం నందు మంగళవారం ప్రథమ సోషల్ లిస్ట్ రాజ్య నిర్మాత రష్యా విప్లవ నాయకుడు లెనిన్ 150వ జయంతి వేడుకలు సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాంభూపాల్, ఇతర నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మొట్ట మొదటిగా కష్టజీవుల రాజ్యాన్ని తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు అంటూ కొనియా డారు. ప్రస్తుతం దేశంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా సమస్యలను పక్కన పెట్టి ప్రజల మధ్య మతాల పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నా యని ఆరోపించారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గి పోయిందని, నిరుద్యోగం పెరిగిందని, జిల్లా వ్యాప్తంగా పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టి మే 5న చలో కలెక్టరేట్ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, జి.ఎల్ నరసింహులు, నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, రఫీ, సుధాకర్ రెడ్డి, గంగాధర్, ఆంజనేయులు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు నూతన సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలి



పామిడి.మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని మండల యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సిపిఐ మండల సీనియర్ నాయకులు కే.రహీం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ బిల్లు పట్ల ముస్లిం సమాజంలో అనేక ఆందోళనలు అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ఏకపక్షంగా బిల్లును ఆమోదించి అమలులోకి తీసుకొని రావడం అత్యంత దారుణం, ఉందని వీటిని ముస్లిం మైనార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, లౌకిక శక్తులు ఏకమై సవరణ బిల్లును ఉపసంహరించుకునేంత వరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని బుధవార పట్టణంలోని షాదీఖానా యందు లౌకిక శక్తులను కలుపుకొని సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని ఈ సదస్సులో ముస్లిం మైనార్టీలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఇలాంటి నల్ల చట్టాలు ఎన్ని తెచ్చిన గాని తిప్పి కొట్టడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో కె. రహీం, మాజీ ఎంపీటీసీ బికె రహీం, షేక్ షా,పాళ్యం శర్మాష్ వలి, ఇమామ్లు, షఫీ, మాబు తదితరులు పాల్గొన్నారు.

## లైనింగ్ పనులను ఆపండి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అఖిల భారత రైతు, వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో హంద్రీనీవా కాలువకు కాంక్రీట్ లైనింగ్ పనులు చేయడం వల్ల పంపనూరు, పంపనూరు తాండ, వై. కొత్తపల్లి గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి అపార పంట నష్టం వాటిల్లుతుందని కావున కాంక్రీట్ లైనింగ్ పనులు ఆపి కాలువను వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ హంద్రీనీవా సుజల స్రవంతి చీఫ్ ఇంజనీర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు వ్యవసాయ కూలీ సంఘం రాష్ట్రకార్యదర్శి బి నాగ ముత్యాలు, నాయకు లు రమేష్, వేణు ఓబులపతి, బాలరాజు, అంజి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

